PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 329 | విజయవాడ, బుధవారం 3 జులై 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 3 July 2024 | Rs

ఏజెన్సీలో

మొబైల్ వాహనాల ద్వారానే

రేషన్ ఇవ్వండి

- ముఖ్యమంత్రికి వి.శ్రీనివాసరావు లేఖ

2

లోపాలను ఎత్తి చూపిస్తే బెదిరింపులు

- అర్థంలేని సెబీ నోటీసులు
- వాస్తవాల గుర్తింపులో విఫలం
- కొటాక్ బ్యాంక్ పేరేందుకు చేర్చలేదు..!
- సెబీపై హిండెన్‌బర్గ్ విమర్శలు

6

ఐఎఎస్‌ల బదిలీ

- కలెక్టర్లుగా పలువురు నియామకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెద్దయెత్తున ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం కలెక్టరుగా స్వప్నిల్ దినకర్, పార్వతీపురం మన్యం-శ్యామ్‌ప్రసాద్, విశాఖ పట్నం-హరీంద్రప్రసాద్, అనకాపల్లి-కె విజయ, అంబేద్కర్ కోనసీమ- రావిలాల మహేష్‌కుమార్, పల్నాడు- అరుణ్‌బాబు, నెల్లూరు- ఆనంద్, తిరుపతి-ఎస్ వెంకటేశ్వర్, అన్నమయ్య- చామకూరి శ్రీధర్, కడప-శివశంకర్ లోతోటి, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరుగా చేతన్‌ను నియమించారు. ఇప్పటి వరకు ఆయా జిల్లాల్లో పనిచేస్తున్న వారిని బదిలీ చేసిన ప్రభుత్వం వేరొక ప్రాంతంలో ప్రస్తుతం పోస్టింగు ఇవ్వలేదు.

డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రిలీవ్

ఎన్నికల విధుల్లో భాగంగా డిప్యుటేషన్‌పై వచ్చిన 27 మంది అధికారులను ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా రిలీవ్ చేశారు. ఆయా అధికారులను వారి మాతృశాఖలకు పంపిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఇంటెలిజెన్స్ చీఫ్‌గా లడ్డా

రాష్ట్రప్రభుత్వం ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్‌గా మహేష్‌చంద్ర లడ్డాను నియమించింది. ఈమేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకూ లడ్డా కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు.

ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి

- మిస్సింగ్ కేసును 48 గంటల్లో ఛేదించాం : డిప్యూటీ సిఎం పవన్

3

యుపిలో మతపరమైన కార్యక్రమంలో

తొక్కిసలాట

116 మంది మృతి

ఆసుపత్రి వద్ద బాధితులు

హత్రాస్ : ఉత్తరప్రదేశ్‌లో ఘోరం జరిగిపోయింది. హత్రాస్ జిల్లాలోని సికందర్ రావు పోలీసు స్టేషన్ పరిధిలోని పులారి గ్రామంలో స్థానిక ఆధ్యాత్మిక గురువు గౌరవార్థం ఏర్పాటు చేసిన సత్సంగ్ (ప్రార్థనా సమావేశం)లో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 116 మంది మరణించారు. మరో 200 మంది దాకా గాయపడ్డారు. మృతుల్లో మహిళలే ఎక్కువగా ఉన్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. సత్సంగ్‌కు వచ్చిన జనం వెళ్ళిపోవడానికి ఒక్కసారిగా యత్నించడంతో తోపులాట జరిగిందని ఇటా సీనియర్ ఎస్‌పి రాజేష్ కుమార్ తెలిపారు. మృత దేహాలను బస్సుల్లోను, టెంపోల్లో ఇటా ఆసుపత్రికి తరలించారు. .సత్సంగ్ (ప్రార్థనా శిబిరం) వద్ద సరైన ఏర్పాట్లు చేయకపోవడమే దీనికంతటికీ కారణమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుండెలవిసేలా మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రశాంత వాతావారణంలో సాగాల్సిన అధ్యాత్మిక కార్యక్రమం అంతులేని విషాదానికి దారితీయడానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హత్రాస్ జిల్లా మేజిస్ట్రేట్ ఆశీష్‌కుమార్ మాట్లాడుతూ ఇది ప్రయివేటు కార్యక్రమమని, సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ అనుమతించారని చెప్పారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారని, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులు చేసుకున్నారని చెప్పారు. ఈ ఘటనపై జిల్లా అధికార యంత్రాంగం ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తుందని చెప్పారు.

ఈ విషాదకర ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభృతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

ఈ ఘటనపై సిపిఎం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తగుముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇంతటి విషాదం చోటుచేసుకున్నదని, ఇకనైనా తగిన ప్రొటోకాల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టులో సిపిఎం పేర్కొంది. ఇంత ఘోరం జరిగినాఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ ఘటనా స్థలిని సందర్శించకపోవడం, సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆగ్రా అదనపు డిజిపి, అలీగఢ్ కమిషనర్ నేతృత్వంలో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

రోదిస్తున్న మృతుల బంధువులు

పరస్పర సహకారంతో తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

- చంద్రబాబు లేఖపై స్పందించిన రేవంత్
- 6న ప్రజా భవన్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య విభజన సమస్యల పరిష్కారానికి ముఖాముఖి చర్చలు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరస్పర సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 6న హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాసిన లేఖపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం స్పందించారు. చంద్రబాబు ప్రతిపాదనను అంగీకరిస్తూ ఈ నెల 6న మధ్యాహ్నం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ (ప్రగతి భవన్)కు ఆహ్వానిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రేవంత్ లేఖ రాశారు. "విభజన సమస్యలను కలిసి పరిష్కరించుకుందాం. మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నా. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పరస్పర చర్చలు అవసరం. తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల తరపున మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం" అని లేఖలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి ప్రభుత్వానికి రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, 6న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ ఖరారవడంతో సమావేశంలో చర్చించాల్సిన అజెండాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. మంగళవారం సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడిలతో సమావేశమైన సిఎం రేవంత్...విభజన సమస్యలపై చర్చించారు. శాఖల వారీగా నివేదికలు సిద్ధంచేయాలని ఆదేశించారు.

లోక్‌సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

మణిపూర్..మణిపూర్

- ప్రతిపక్షాల నినాదాలతో దద్దరిల్లిన లోక్‌సభ
- ప్రధాని ప్రసంగం ఆసాంతం ప్రతిపక్షాలపైనే దాడి
- ప్రజా సమస్యలపై చర్చకు పట్టుపట్టిన 'ఇండియా'

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్..మణిపూర్ అంటూ ప్రతిపక్షాలు చేసిన నినాదాలతో లోక్‌సభ దద్దరిల్లింది. ఆదివాసీ తెగల మధ్య నిత్యం ఘర్షణలు జరుగుతుంటే..ఆ ఘర్షణలకు ఆజ్యం పోషిన బిజెపి చలికాచుకుంటోందని, ప్రధానమంత్రి మూగనోము పాటిస్తున్నారని, కనీసం ఇప్పటికైనా మణిపూర్‌పై పెదవి విప్పాలంటూ ప్రధాని మోడీని ప్రతిపక్షాలు నిలదీశాయి.. మణిపూర్ మారణకాండలో ఇంతవరకు 200 మందికి పైగా ఆదివాసీలు చనిపోయారని, 60 వేల మంది పైగా ఇప్పటికీ సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారని, వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గ్రామాలను వదిలివెళ్లారని..మోడీజీ చెబుతున్న వికసిత్ భారత్‌లో మణిపూర్ లేదా అని వారు ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ మంగళవారం సాయంత్రం లోక్‌సభలో బదులిచ్చేందుకు లేవగానే..మణిపూర్‌పై ప్రధాని మౌనం వీడాలంటూ ప్రతిపక్షాలు నినదించాయి. ఇవేమీ పట్టించుకోకుండా మోడీ రెండు గంటల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. దేశంలో తిష్టవేసిన సమస్యల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రస్తావించలేదు. నీట్ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పిన ఆయన అందుకు బాధ్యులెవరో చెప్పలేదు. మణిపూర్, అగ్నిపథ్‌లకు సంబంధించిన ఊసేలేదు.. 'మణిపూర్‌పై ప్రధాని నోరు విప్పాలి. నీట్‌పై చర్చ జరగాలి' అన్న ప్రతిపక్షాల నినాదాలతో లోక్‌సభ మార్మోగింది. స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్షాల సభ్యులను పదేపదే వారిస్తూ అడ్డుకోబోయారు. ప్రతిపక్షాల గొంతు కూడా వినండి సార్ అంటూ 'ఇండియా' సభ్యులు ప్రతిస్పందించారు. ఈ గందరగోళం మధ్యే మోడీ తన ప్రసంగం కొనసాగిస్తూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా వారికి పరాజయం తప్పలేదని మోడీ అన్నారు. కేరళలో బిజెపి ఖాతా తెరిచిందని, తమిళనాడులో ఓట్ల శాతం పెరిగిందని..ఇలా పలు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలను విశ్లేషించిన మోడీ ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి సాధించిన విజయాన్ని ఎన్‌డిఎ ఘనతగా చెప్పుకున్నారు. పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. అవినీతిని ఏమాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ దశాబ్దంలో భారత్ ఖ్యాతి పెరిగిందని వివరించారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారని, ఈ దిశగా తమ ప్రస్థానం సాగుతుందని చెప్పారు..

పోటీ పరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజీల విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు తీసుకుంటామన్నారు. బిజెపిపై రాహుల్ చేసిన విమర్శలు హిందువుల మనోభావాలను కించపరిచేలా ఉన్నాయని మోడీ ఆరోపించారు.. ఈ దశలో మోడీ మాటలన్నీ అసత్యాలు అంటూ ప్రతిపక్ష సభ్యులు నినదించారు.

అప్పుల ఊబిలో రైతులు

- లోక్‌సభలో కె రాధాకృష్ణన్ ఆవేదన

6

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- 11 మంది మావోయిస్టుల కాల్చివేత

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులను వేటాడుతున్న కేంద్ర బలగాలు మంగళవారం మరో భారీ ఎన్‌కౌంటర్‌కు పాల్పడ్డాయి. నారాయణ్‌పూర్ జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది మావోయిస్టులు చనిపోయారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని ఈ ప్రాంత ఐజి సుందరరాజ్ తెలిపారు. ఖోకామెటా పోలీసుస్టేషన్ పరిధిలోని ధనంది-కుర్రేవాయ అడవుల్లో మావోయిస్టులకు, భద్రతా సిబ్బందికి మధ్య కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టుల ఏరివేత కోసం చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారని, దీంతో తాము ఎదురుకాల్పులు జరిపామని పోలీస్ అధికారులు తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్, సరిహద్దు భద్రతా బలగాలు, ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులకు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

ధరలను నియంత్రించండి

- అందుబాటులోకి ఇసుక
- రోడ్లకు తక్షణ మరమ్మతులు
- సమీక్షలో సిఎం ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు పెనుభారంగా మారిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఆయన నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇసుక సరఫరా, రాష్ట్రంలో రోడ్ల పరిస్థితులపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల తీరుతెన్నులపై అధికారులను ఆరా తీశారు. డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక కందిపప్పు ధర పెరుగుతోందని అధికారులు తెలిపారు. టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందన్నారు. ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు అవసరమైతే కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని అన్నారు. రాష్ట్రంలో వున్న 122 రైతుబజార్లలో సేవలను మరింత పెంచాలన్నారు. ఇసుక కొరత గురించి నిర్వహించిన సమీక్షలో అధికారులు మాట్లాడుతూ ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు వివరించారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత తగ్గిందని, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయన్నారు. పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని వివరించారు. ఎంత మేర తవ్వకాలు, ఏమేర అమ్మకాలు జరిగాయనే అంశంలో కూడా పర్యవేక్షణ వుండేది కాదని తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే, తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చేలా మరమ్మతులు చేయడం మరో విధానమని అన్నారు. అవసరాన్ని బట్టి, స్థానిక పరిస్తితుల కనుగుణంగా ఈ రెంటిలో ఏదో ఒక విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయనే అంశంపై తక్షణం నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక సమస్యలు వున్నా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారిని మెప్పించేలా పాలనలో మార్పు తీసుకురావాలని సిఎం చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు కె అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బిసి జనార్ధన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రిపేర్లకు గ్యారంటీ ఇవ్వలేం

- 'పోలవరం'పై నిపుణులతో నిర్మాణరంగ ప్రతినిధులు
- ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ గ్యాప్‌లో భారీగా బంకమట్టి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టులో దెబ్బతిన్న భాగాలకు మరమ్మతులు (రిపేర్లు) చేస్తే, వాటికి గ్యారంటీ ఇవ్వలేమని నిర్మాణంలో భాగస్వాములైన వివిధ సంస్థల ప్రతినిధులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఏర్పాటు చేసిన విదేశీ నిపుణులు మూడోరోజైన మంగళవారం సాంకేతిక అంశాలపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు. మంగళవారం ఆ సంస్థల ప్రతినిధులతోనూ, నిర్మాణ రంగానికి ఇతర నిపుణులతోనూ సమావేశమైనారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పనులను కొనసాగిం చడానికి వీలైన మార్గాల గురించి చర్చించారు. మరోవైపు ఎర్త్‌కం రాక్‌ఫిల్ డ్యామ్ గ్యాప్-2లో కుడివైపున 12 మీటర్ల లోతులో భారీగా బంకమట్టి ఉండటం, దాని ప్రభావం నిర్మాణంపై ఎలా ఉంటుందన్న దానిపై కూడా చర్చ జరిగింది. అక్కడ ఆ స్థాయిలో బంకమట్టి ఉన్న విషయాన్ని గతంలోనే గుర్తించినప్పటికీ, ఇన్నాళ్లు అధికారులుగానీ, ప్రభుత్వం కానీ బయటపెట్టలేదని చెబుతున్నారు. బంకమట్టి ఉన్న ప్రాంతంలో భారీ నిర్మాణం చేపట్టడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అయితే, ఆ ప్రాంతంలో డయాఫ్రం వాల్ మాత్రమే నిర్మించినందును పెద్దగా ఇబ్బంది ఉండదని అంటున్నారు. అయితే, ఇప్పుడు మట్టి నమూనాలను సేకరించి, పూర్తి స్థాయి పరీక్ష కోసం తీసుకెళ్లడం, పరిశీలించి నివేదిక ఇస్తామని చెప్పడం చర్చనీయాంశమైంది. చీఫ్ ఇంజనీర్ అధ్యక్షతన ఈ సమావేశంలో ప్రతి నిర్మాణ సంస్థ ప్రతినిధి 20 నిమిషాల పాటు తమ అభిప్రాయాలను వివరించారు. కంపెనీల వారీగా ఇచ్చిన నివేదికలు పరిశీలించి అభిప్రాయాలు సేకరించారు. సాంకేతిక వివరాలను పరిశీలించారు.

ప్రాజెక్టు వద్ద సేకరించిన నమూనాలను పరిశీలిస్తున్న అంతర్జాతీయ బృందం ప్రతినిధులు

బంకమట్టితో ఎలా....?

తొలుత పోలవరం ప్రాజెక్టు అథారిటీ మిగతా 5లో

చికిత్స పొందుతున్న చిన్నారులు

కొత్తగా 10 అతిసార కేసులు

- వీరిలో ఏడుగురు పిల్లలే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కొత్తగా మంగళవారం 10 అతిసార కేసులు నమోదయ్యాయి. బాధితుల్లో ఎక్కువమంది చిన్న పిల్లలు ఉన్నారు. చిన్నారులు షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన ఎస్ వీర కృష్ణ, కె ధనుశ్రీ, జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెంకు చెందిన కె మధు, దుర్గాపురంకు చెందిన టి ప్రధాన్, వత్సవాయి మండలం మంగొల్లుకు చెందిన షేక్ సన, డి సంజన, లింగాలకు చెందిన ఇ నాగరాజు, పెద్దవాళ్లు బూదవాడకు చెందిన వి వీరేశ్వరి, ఇందుగుపల్లికి చెందిన ఎస్ ఉమా అతిసార బారినపడి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట గ్రామానికి చెందిన ముల్లంగి రాహేలు అదే గ్రామంలోని పిహెచ్‌సి సబ్ సెంటర్లో చికిత్స తీసుకుంటున్నారు.

అమరావతి శ్వేతపత్రంపై సిఎం సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నిర్మాణంపై రూపొందించిన శ్వేతపత్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం వెలగపూడి సచివాలయంలో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏమేమి అంశాలు చేర్చాలి, ఇంకేమైనా ఉన్నాయా అన్న వివరాలను అడిగి తెలుసు కోవడంతోపాటు పలు సూచనలు చేశారు.

9/77 చట్ట సవరణను రద్దు చేయాలి

- మంత్రికి వ్యకాస వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దళితులు, పేదలకిచ్చిన అసైన్డ్ భూములు 20 ఏళ్ల తర్వాత అమ్ముకోవచ్చని గత వైసిపి ప్రభుత్వం చేసిన 9/77 చట్ట సవరణను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి శివ నాగరాణి, వి వెంకటేశ్వర్లు మంగళవారం రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్వాతంత్ర్యానంతరం విభజిత ఎపిలో భూమిలేని, దళిత, ఇతర పేద కుటుంబాలకు సుమారు 33 లక్షల ఎకరాల భూములు ప్రభుత్వాలు పంపిణీ చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. పేదలకిచ్చిన భూములు అన్యాక్రాంతమవుతున్న సందర్భంలో వాటి రక్షణ కోసం 1977లో ఎస్ఆర్ శంకరన్ ప్రోత్సాహంతో అప్పటి ప్రభుత్వం 9/77 అసైన్డ్ చట్టం వచ్చిందని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. ఈ చట్టం ప్రకారం తరతరాలు ఆయా భూములను అనుభవించాలే తప్ప అమ్మకాలు చేసుకోవడానికి వీల్లేదన్నారు. ఒకవేళ ఎవరైనా అవసరాల రీత్యా అమ్మదలిస్తే అటువంటి భూమిని ప్రభుత్వమే కొని, అదే గ్రామంలో భూమిలేని పేదలకు పంచవచ్చని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూమిని పెత్తందారులు, సంపన్నులు రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు రకరకాల పేర్లతో ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని తెలిపారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు భూమిలేని పేదలకు భూములు పంచాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి అరాచకాలపై కోర్టుకెళ్తాం : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక జరుగుతున్న అరాచకాలు, విధ్వంసాలపై కోర్టులకు వెళ్తామని వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్ తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికార మదంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. తిరువూరులో పోలీసులు వారిస్తున్నా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రౌడీలా వైసిపికి చెందిన ఎంపిపి ఇంటిని కూల్చివేయించారని అన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలిచ్చి, ఇపుడు వాటిని అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు అరాచకాలు, విధ్వంసాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. సచివాలయ ఉద్యోగులు పంచాల్సిన పెన్షన్లు ప్రొటోకాల్‌కు విరుద్ధంగా టిడిపి కార్యకర్తలతో పంపిణీ చేయించారని విమర్శించారు.

విధానాలు కావాలి

- ఎంపి ఆర్ కృష్ణయ్య

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరరో

దేశానికి కావాల్సింది ఒబిసి ప్రధాని కాదని.. ఒబిసిల అభివృద్ధికి విధానాలని వైసిపి ఎంపి ఆర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభ చర్చలో ఆయన మాట్లాడారు. బిసిలకు చెందిన కీలకమైన అంశాలు రాష్ట్రపతి ప్రసంగంలో లేకపోవడం బాధాకరమన్నారు. బిసి జాబితాలో 2,600లకు పైగా కులాలు ఉన్నాయని, కానీ సమాన హక్కులు రాలేదని అన్నారు. దేశం అభివృద్ధి చెందుతుందని గొప్పగా చెప్పుకుంటున్నా, ఇంకా 32 శాతం మంది నిరక్షరాస్యులుగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రత్యేక హోదా ఇవ్వాలి : తనుజారాణి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని వైసిపి ఎంపి తనుజారాణి డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి కార్యకర్తల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు.

వైసిపి వల్ల ఆర్థిక సంక్షోభం : బైరెడ్డి శబరి

రాష్ట్రం వైసిపి వల్లే ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని టిడిపి ఎంపి బైరెడ్డి శబరి విమర్శించారు. వైసిపి పాలనలో ఎపికి ఒక్క ఐటి కంపెనీ కూడా రాలేదని, పోలవరం ఒక్కశాతం కూడా పూర్తికాలేదని అన్నారు. టిడిపి హయాం లోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు.

స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

- క్లీనర్ దుర్మరణం
- 20 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-కావలి

స్కూల్ బస్సును మినీలారీ ఢీ కొద్ది. ఈ ప్రమాదంలో బస్సు క్లీనర్ దుర్మరణం చెందారు. 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన నెల్లూరు జిల్లా కావలిమండలం ముసునూరు టోల్‌ప్లాజా వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ముసునూరు టోల్‌ప్లాజా వద్దను ఆర్ఎస్ఆర్ పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సు గౌరవరం నుంచి స్కూల్‌కి బయలుదేరింది. బస్సు టోల్‌ప్లాజా వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి మినీ లారీ ఢీకొంది. దీంతో బస్సు గేట్‌లో ఉన్న క్లీనర్ దేవరాల చినకొండయ్య (35) అక్కడికక్కడే మృతి చెందారు. 20 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ప్రకటించారు.

పకడ్బందీగా మెగా డిఎస్‌సి

- సమీక్షలో మంత్రి లోకేష్

పాఠశాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డిఎస్‌సిని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. టెట్, మెగా డిఎస్‌సి నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ అధికారులతో సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. టెట్, మెగా డిఎస్‌సి మధ్య ఎక్కువ సమయం ఉండాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని లోకేష్ చెప్పారు. డిఎస్‌సి ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి, యువజన సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. టెట్ సిలబస్ అంశంపై ఆరా తీశారు. సిలబస్‌లో ఎటువంటి మార్పులూ చేయలేదని, ఫిబ్రవరి-2024లో నిర్ణయించిన సిలబస్‌తోనే టెట్ నిర్వహించబోతున్నామని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ వివరించారు. కొన్ని జిల్లాలకు పలు విభాగాల్లో తక్కువ పోస్టులు ఉన్నాయని అభ్యర్థులు తనను కలిశారని లోకేష్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో పోస్టులు తగ్గాయని అధికారులు వివరించారు. అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల పోస్టులకు సంబంధించి న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని లోకేష్ ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 117తో కలిగిన నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డిఎస్‌సిలో వయోపరిమితి సడలింపు అంశాలను మంత్రి దృష్టికి అధికారులు తీసుకురాగా, చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ డిఎస్‌సిలో ఫీజు మినహాయింపు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న 1,633 మంది బోధన సిబ్బంది డిమాండ్లపై అధ్యయనం చేసి వారికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని అధికారులను లోకేష్ ఆదేశించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. మెనూకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యం, తాగునీటి వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కడప జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కావలి సమీపంలో పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ఘటనపైనా ఆందోళన వ్యక్తం చేశారు.

స్కిల్ సెన్సస్ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

స్కిల్ సెన్సస్ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని స్కిల్‌డెవలప్‌మెంట్‌శాఖ అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఆ శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. స్కిల్ సెన్సెస్‌లో వివిధ శాఖలను భాగస్వామ్యం చేయడానికి విధి విధానాలపై చర్చించారు. విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో స్కిల్‌డెవలప్‌మెంట్, ట్రైనింగ్ సెక్రటరీ సౌరబ్ గౌర్, ఎమ్‌డి రాజబాబు, డిఇటి నవ్య, సిఇఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు చేస్తున్న సి.రామచంద్రయ్య, హరిప్రసాద్

2 ఎమ్మెల్సీ స్థానాలకు టిడిపి కూటమి అభ్యర్థుల నామినేషన్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ్యుల కోటాలో శాసనమండలిలో ఏర్పడిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు టిడిపి, జనసేన అభ్యర్థులు మంగళవారం శాసనసభ కమిటీ హాలులో నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున సి రామచంద్రయ్య, జనసేన అభ్యర్థిగా పిడుగు హరిప్రసాద్ నామినేషన్లు దాఖలు చేయగా, రిటర్నింగ్ అధికారి ఎం విజయరాజు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి నామినేషన్లు స్వీకరించారు. జనసేన పార్టీ ప్రతినిధులుగా మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు లోకం మాధవి, మండలి బుద్ధ ప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, గిడ్డి సత్యనారాయణ, వరప్రసాద్, టిడిపి ప్రతినిధులుగా మంత్రులు పయ్యావుల కేశవ్, ఎన్ఎండి ఫరూఖ్, ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. శాసనసభలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను బట్టి ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. నామినేషన్లు వేసిన అనంతరం ఇద్దరు అభ్యర్థులు మీడియాతో మాట్లాడారు. శాసనమండలిలో అసభ్యతకు తావు లేకుండా సంస్కారవంతమైన చర్చ జరిగేలా కృషి చేస్తానని జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి పిడుగు హరి ప్రసాద్ పేర్కొన్నారు.

పాత్రికేయునిగా ప్రయాణం మొదలుపెట్టి ఇక్కడ వరకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల సమస్యలపై అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వైసిపి పాలనలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను సరైన ట్రాక్‌లోకి తీసుకురావాలంటే చంద్రబాబు వంటి సమర్థుడు అవసరమని సి రామచంద్రయ్య అన్నారు. తనకు ఎమ్మెల్సీ పదవీ కాలం మూడేళ్లున్నా గత ప్రభుత్వం అరాచకాలను భరించలేక రాజీనామా చేశానన్నారు.

ఇచ్చిన హామీలపై జిఓలివ్వండి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గతేడాది డిసెంబరులో జరిగిన సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై జిఓలు విడుదల చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె నాగభూషణం, నాయకులు బి ముత్యాలరావు, నూకరాజు, రాజు, వరలక్ష్మి, వెంకమ్మ, శ్రీనివాసరావు, చిన్న బలరామ్ తదితరులు మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంటు బెనిఫిట్స్, దహన సంస్కార ఖర్చులు, ఎక్స్‌గ్రేసియా వంటి అంశాలపై ఎన్నికల కోడ్ పేరుతో జిఓలు నిలుపుదల చేశారని తెలిపారు. తక్షణం ఆ సమస్యలపై జిఓలు ఇవ్వాలని కోరారు. గతంలో జరిగిన సమావేశాల మినిట్స్‌ను తెప్పించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులకు ఈ సందర్భంగా మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

రాజకీయ వేధింపులు ఆపకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ
- గుండెపోటుకు గురైన అంగన్‌వాడీకి పరామర్శ

ప్రజాశక్తి - చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలు, ఇతర స్కీమ్‌వర్కర్లు, చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు పెరిగాయని, వీటిని మానుకోకుంటే ఈ నెల 10న రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ హెచ్చరించారు. పల్నాడు జిల్లా నాదెండ్ల సెక్టార్ పరిధిలోని గంగన్నపాలెం ఎస్‌సి కాలనీలోని అంగన్‌వాడీ టీచర్ మణిమ్మ విధుల్లో ఉండగా ఆమెను బలవంతంగా బయటకు తీసుకొచ్చి కేంద్రానికి తాళం వేయడం అధికార పార్టీ నాయకుల దురాగతానికి పరాకాష్టని తెలిపారు.

టిడిపికి చెందిన నాయకుల తీరుతో గుండెపోటుకు గురై చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత అంగన్‌వాడీ టీచర్‌ను సుబ్బరావమ్మతోపాటు ఇతర నాయకులు మంగళవారం పరామర్శించారు. తనపట్ల టిడిపి నాయకులు వ్యవహరించిన తీరును బాధితురాలు వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. ఈ దురాగతానికి పాల్పడిన వారిపై పోలీసులు సత్వరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా వేధింపులు, దాడులు జరుతున్నాయని, వీటిపై స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి నివారించాలని కోరారు.

బాధిత అంగన్‌వాడీ టీచర్‌ను పరామర్శిస్తున్న సుబ్బరావమ్మ, ఇతర నాయకులు

తొలుత నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి అధ్యక్షతన జరిగిన యూనియన్ సమావేశంలో సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సకాలంలో అంగన్‌వాడీలకు వేతనాలివ్వకుండా అనేక వేధింపులకు గురిచేయడంతో 42 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. నాడు ప్రతిపక్ష హోదాలో టిడిపి నాయకులు శిబిరాలను సందర్శించి అనేక హామీలిచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో ఇప్పటికే అనేకమంది అంగన్‌వాడీలను టిడిపి నాయకులు బెదిరించి రాజీనామాలు చేయించారని, దీనిపై సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి, సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సత్వరమే సేవలు : మంత్రి సత్యప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రిజిస్ట్రేషన్ శాఖను సమూలంగా ప్రక్షాళన చేసి ప్రజలకు అవసరమైన సేవలు సులభతరంగా, సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. సచివాలయం ఐదో బ్లాక్‌లో రిజిస్ట్రేషన్ శాఖపై మంత్రి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజలకు మెరుగైన సేవలందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకంగా సేవలందించ చాలని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రిజిస్ట్రేషన్‌శాఖ ఐజి రామకృష్ణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రూ.100 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు వెర్మీరియన్ కంపెనీ సిద్ధం

- పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రూ.100 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు వెర్మీరియన్ కంపెనీ సిద్ధంగా ఉన్నట్లు పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి టిజి భరత్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరి ఎపిఐఐసి ప్రధాన కార్యాలయంలో మంత్రి భరత్‌తో వెర్మీరియన్ కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. శ్రీసిటీలోని వెర్మీరియన్ కంపెనీ యూనిట్‌ను విస్తరించేందుకు ఆ సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. త్వరలోనే శ్రీసిటీలోని కంపెనీని విస్తరించేందుకు పనులు ప్రారంభిస్తారని మంత్రి భరత్ తెలిపారు. తమ ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టుబడిదారులు రాష్ట్రానికి తరలి వస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రితో చర్చల్లో పాల్గొన్న వారిలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు సయ్యద్ రియాజ్ ఖాద్రి ఉన్నారు.

రుణాల మాఫీ కోసం కేంద్రాన్ని అడగండి

- సిఎం చంద్రబాబుకు యనమల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులను మాఫీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని టిడిపి ఎమ్మెల్సీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. రుణాలు తీసుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని, కాబట్టి మాఫీ తరువాత కూడా అప్పులు చేసుకునేందుకు ఆర్టికల్ 293 ప్రకారం అనుమతి కోరాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు యనమల మంగళవారం లేఖ రాశారు. కేంద్రం అందించే సహాయాన్ని మరింత పెంచాలని కోరాలన్నారు. పన్నుల ఆదాయాలను క్రమబద్ధీకరించాలన్నారు. కేంద్రం అందించే వాటాను 41-42 శాతం కోరాలని సూచించారు. సంక్షేమ పథకాలు, పింఛన్లు అర్హులైన వారికి మాత్రమే అందించాలన్నారు. ఆదాయాన్నిచ్చే సహజ వనరులను కాపాడుకోవాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులు సిఎఫ్ఎంఎస్ ద్వారా మాత్రమే జరగాలని సూచించారు. రాష్ట్రంలో ప్రబలంగా ఉన్న అవినీతిని నిర్మూలించాలని కోరారు.

తాడేపల్లికి చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

వ్యక్తిగత పర్యటనపై బెంగళూరుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లికి చేరుకున్నారు. బెంగళూరు నుండి గన్నవరం విమానాశ్రయం చేరుకున్న జగన్‌మోహన్‌రెడ్డికి మాజీ మంత్రులు పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, కొట్టు సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపి విజయసాయిరెడ్డి, మాజీ ఎంపి నందిగం సురేష్, వైసిపి నాయకులు దేవినేని అవినాష్, తదితరులు ఘనస్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశక స్పీకర్ ఎన్నికల్లో కూడా పాల్గొనకుండా మూడు రోజుల పులివెందుల నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ నుండి బెంగుళూరుకు వెళ్లి తిరిగి తాడేపల్లికి చేరుకున్న తమ నాయకుడికి వైసిపి శ్రేణులు గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

ఏజెన్సీలో మొబైల్ వాహనాల ద్వారానే రేషన్ ఇవ్వండి : సిఎంకు వి. శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఇటీవల మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీలో రేషన్ డిపోల ద్వారా సరఫరా చేస్తామని ప్రకటించడం గిరిజనుల్లో ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ప్రతి రేషన్‌కార్డు దారు 10 నుండి 15 కిలోమీటర్లు నడిచి బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. పేదవారికి ఇబ్బంది కలిగించే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి ఎప్పటిమాదిరే మొబైల్ వాహనాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 221 మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. 671 డిపోల నుండి 2,90,892 కార్డుదారులకు నెలకు 1.40 లక్షల టన్నుల రేషన్ బియ్యం ఇస్తున్నారని తెలిపారు. ఒక వాహనానికి ఇద్దరు చొప్పున 442 మంది ఉపాధి పొందుతున్నారని వివరించారు. ఈ పద్ధతిని రద్దు చేస్తే వారందరూ ఉపాధి కోల్పోతారని తెలిపారు. ఒక్కో మొబైల్ వాహనాన్ని ఆరు లక్షల ఖరీదు చేసి కొన్నారని పేర్కొన్నారు. 90 శాతం సబ్సిడీతో 2026 వరకూ మొబైల్ వాహనాలు నడిపేందుకు గత ప్రభుత్వం అగ్రిమెంటు చేసిందని వివరించారు. వాహనాలకు సబ్సిడీ ప్రభుత్వం భరిస్తోందని, రద్దు చేస్తే వాహనాలకు కట్టాల్సిన రుణం కట్టలేక వాహనదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని పేర్కొన్నారు. వాహనదారులు నిరుద్యోగపాలు కాకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు 'పట్టిసీమ' నీటి విడుదల

- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి- పోలవరం (ఏలూరు జిల్లా)

కృష్ణా డెల్టా ఆయకట్టుకు ఖరీఫ్‌లో సాగు, తాగునీటి కోసం బుధవారం పట్టిసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి ఉదయం 7.27 గంటలకు నీటిని విడుదల చేయనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం ఆయన పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. అంతర్జాతీయ నిపుణుల బృందంతో మాట్లాడారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పట్టిసీమ నుండి ఏడు వేల క్యూసెక్కులు, తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి 875 క్యూసెక్కులు, పురుషోత్తపట్నం స్టేజ్ 1 నుండి 3,500, స్టేజ్-2 నుండి వెయ్యి, పుష్కర ఎత్తిపోతల పథకం నుండి 1,225 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామన్నారు. గోదావరి, కృష్ణా డెల్టాలకు సాగు, తాగునీరు కొరత లేకుండా చూసేందుకు పట్టిసీమ ఎత్తిపోతల నిర్మాణం జరిగిందని వివరించారు.

ఆదాయపు పన్ను రిటర్న్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేలో పనిచేసే ఉద్యోగులకు ఆదాయపు పన్ను రిటర్న్స్‌పై విజయవాడ రైల్వే డివిజన్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు. ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమిషనరు ఎన్ అభినయ మాట్లాడుతూ.. దేశ నిర్మాణ కర్తవ్యానికి ఆదాయ సేకరణ చాలా కీలకమైనప్పటికీ అది సజావుగా సాగాలన్నారు. అనంతరం ఆదాయపు పన్ను అధికారుల బృందం పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఉద్యోగుల ఐటి ఫైలింగ్ రిటర్న్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం (ఆపరేషన్స్) ఇ శివరామకృష్ణ, సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజరు కట్టా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ఆస్తుల అమ్మకాలపై అభ్యంతరాలుంటే చెప్పండి

- పిటిషనర్లకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన సొంత ఆస్తుల విక్రయానికి అనుమతించాలని ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై అభ్యంతరాలుంటే చెప్పాలని పిటిషనర్లను హైకోర్టు మరోసారి కోరింది. శుక్రవారం నాటికి కౌంటర్ వేయాలని జస్టిస్ యువి ప్రసాదరావు, జె సుమతితో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశించింది. ప్రైవేటీకరణ ఆపాలంటూ రిటైర్డు ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధినేత కెఎ పాల్, సువర్ణరాజు వేసిన పిల్స్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ కేసులో తమ సొంత ఆస్తుల విక్రయానికి అనుమతి ఇవ్వాలని, సొంత ఆస్తుల విక్రయ హక్కులు తమకు ఉన్నాయంటూ విశాఖ ఉక్కు యాజమాన్యం అనుబంధ పిటిషన్ వేయడంతో హైకోర్టు పిటిషనర్ల వివరణ కోరింది.

వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ వాపస్

రికార్డులు, ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలను గుట్టుగా తరలించారనే కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఎపి స్టేట్ బివరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎమ్‌డి వాసుదేవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. సెషన్స్ కోర్టును ఆశ్రయించేందుకు అనుమతినివ్వాలని కోరారు. అభ్యర్థనను జస్టిస్ బివిఎల్ చక్రవర్తి ఆమోదించారు. సిఐడి నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని గతనెల 11న వాసుదేవరెడ్డి వేసిన పిటిషన్‌ను వాపస్ తీసుకునేందుకు అనుమతించారు.

రమణ దీక్షితులకు ఊరట

టిటిడి పూర్వపు ప్రధాన అర్చకుడు ఎవి రమణ దీక్షితులకు హైకోర్టులో ఊరట లభించింది. టిటిడి ప్రతిష్టను దెబ్బతీశారనే కేసులో తిరుపతి కోర్టు ఆయన వాయిస్ శాంపిల్ ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేసిన రమణ దీక్షితుల పిటిషన్‌ను జస్టిస్ వీఆర్ కృపాసాగర్ విచారించారు. సోషల్ మీడియాలో రమణ దీక్షితులు టిటిడి ప్రతిష్టను దెబ్బతీశారంటూ టిటిడి ఐటిశాఖ జిఎం సందీప్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ వ్యవహారం తిరుపతి కోర్టుకు చేరింది. కింది కోర్టు ఉత్తర్వులను నిలిపివేసిన హైకోర్టు విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది.

మెడికల్ సీట్ల భర్తీలో మార్పులపై వివరణకు గడువు కావాలి

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేసిన 5 మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాకు బదులుగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ (బి కేటగిరీ 35 శాతం), ఎన్ఆర్ఐ (సి కేటగిరి 15 శాతం) కోటా భర్తీకి గత ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై తాము విధాన నిర్ణయం తీసుకుంటామని తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఇందుకు సమయం కావాలని కోరడంతో హైకోర్టు రెండు వారాల సమయం ఇచ్చింది. మెడికల్ కాలేజీల్లో సీట్లను జనరల్, సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోటాలుగా ప్రభుత్వం విభజించింది. జిఓలు 107, 108లను జారీ చేసింది. వీటిని గుంటూరుకు చెందిన కోయ శిరీష, ఏలూరుకు చెందిన జతిన్ రాయ్, ఆత్మకూరుకు చెందిన వీణాజ్యోతిక వేర్వేరుగా సవాల్ చేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ జరిపింది.

భారత సంతతి వ్యాపారులకు జైలు

- అమెరికాలో వేల కోట్ల మోసం

చికాగో : అమెరికాలో భారత సంతతికి చెందిన వ్యాపారవేత్తలు వేల కోట్ల మోసం చేయడంతో వారికి అక్కడి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ 'ఔట్‌కమ్ హెల్త్' మోసాలకు పాల్పడింది. రిషి షా, శ్రద్ధా అగర్వాల్‌లు 2006లో ఔట్‌కమ్ హెల్త్‌ను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ డాక్టర్ల వద్ద స్క్రీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిలో ఔషధ ప్రకటనలు ప్రసారం చేసేవారు. దీనికి అక్కడ దేశ వ్యాప్తంగా కాంట్రాక్టులు లభించాయి. 2010 నుంచి భారీగా పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. మరోవైపు 'ఔట్‌కమ్ హెల్త్' నిర్వహణ, ఆర్థిక కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు అక్కడి క్లయింట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డిస్క్ తదితర సంస్థలు దీన్ని బయటపెట్టాయి. దాదాపు రూ.8300 కోట్ల మోసానికి పాల్పడ్డారు. దీంతో షాపై 2023 ఏప్రిల్‌లో 12పైగా మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయి. తాను చేసిన పనికి సిగ్గు పడుతున్నట్లు రిషి షా తన నేరం అంగీకారంలో తెలిపారు. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం షాకు 7 ఏళ్ల ఆరు నెలలు, శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పౌర్డీకి 2 ఏళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది.

నేటి నుంచే టెల్కోల బాదుడు

న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కోలు పెంచిన ఛార్జీలను బుధవారం నుంచి అమల్లోకి తేనున్నాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు జులై 3 నుంచి కొత్త టారీఫ్‌లను వసూలు చేయనున్నాయి. వొడాఫోన్ ఐడియా గురువారం నుంచి మొబైల్ ఛార్జీలను మార్చనున్నట్లు ప్రకటించింది. ప్రయివేటు టెల్కోలు తమ టారీఫ్‌లను 12 శాతం నుంచి 25 శాతం వరకు పెంచుతున్న విషయం తెలిసిందే.

బిఎస్ఎన్ఎల్ నుంచి ఆకర్షణీయ ప్లాన్

ప్రభుత్వ రంగంలోని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఊరటనిచ్చే అత్యంత ఆకర్షణీయ ప్లాన్‌ను ప్రకటించింది. రూ.249కే 45 రోజుల కాల వ్యవధితో రోజుకు 2జిబి డాటాను అందిస్తున్నట్లు ప్రకటించింది. అదే విధంగా రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు ఉచితంగా లభిస్తాయని పేర్కొంది.

బడ్జెట్‌పై కసరత్తు

- 24 లేదా 25న బడ్జెట్ సమావేశాలు!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి
వార్షిక బడ్జెట్ కూర్పుపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆ శాఖ అధికారులతో మంగళవారం శాసనసభలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఒకటో తేదీనే అందించిన సామాజిక పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు, పింఛన్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ నెలలో నిర్వహించాల్సిన బడ్జెట్ సమావేశాలపైనా చర్చించారు. 24 లేదా 25న శాసనసభ సమావేశాలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలిసింది. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత దానికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ కూర్పును సిద్ధం చేయాలని భావిస్తున్నారు.

వలంటీరు వ్యవస్థను కొనసాగించాలి

- డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం గురించి పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. రాజీనామా చేసిన వారిని సైతం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.
వలంటీరు వ్యవస్థను రద్దు చేస్తే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్లను విధుల్లోకి తీసుకుని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి ఇప్పటి వరకు వారికి ఎటువంటి విధులు అప్పగించలేదని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్ల కృషి కీలకమైందని, కరోనా సమయంలోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని నాయకుల ఒత్తిడితో లక్షకు పైగా వలంటీర్లు రాజీనామా చేశారని తెలిపారు. వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలని కోరారు. వలంటీర్లలో అత్యధిక మంది యువతే ఉన్నారని, వారికి అన్యాయం చేయొద్దని అన్నారు. విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

ఆరు అంశాలపై నివేదిక

- పిపిఎకి ఇవ్వనున్న నిపుణులు
- ఆరునెలల సమయం పట్టే అవకాశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
మూడు రోజులపాటు పోలవరంలో పర్యటించిన విదేశీ నిపుణులు వేర్వేరు సంస్థల నుండి అభిప్రాయాలు తీసుకున్న అనంతరం మొత్తం ఆరు అంశాలపై నివేదిక ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. 2022, 2023లో వచ్చిన వరదలకు దెబ్బతిన్న ఎగువ, దిగువ కాఫర్‌డ్యామ్‌లను ఎలా పటిష్ట పరచాలనే అంశంపైనా, రిపేర్లు ఎలా చేస్తే బాగుంటుందనే అంశంపైనా ఒక నివేదిక ఇవ్వనున్నారు. .అలాగే గ్యాప్-2లో దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను ఎలా రిపేర్లు చేయాలనే అంశంపై మరో నివేదిక తయారు చేయనున్నారు. సమాంతరంగా వాల్ కట్టాలా, లేక దెబ్బతిన్న ప్రాంతంలో బాక్సు పద్ధతిలో మరో గోడ కట్టాలా అనే అంశంపై మరో నివేదిక ఇవ్వనున్నారు. బాక్సులు నిర్మిస్తే ఎలా ఉండాలి, ఒత్తిడిని తట్టుకుంటాయా లేదా అనే అంశాలను పరిశీలించిన నేపథ్యంలో దీనికి ప్రత్యేకంగా ఒక నివేదిక తయారు చేయనున్నారు. ఈ రెండింటికీ సంబంధించి సమగ్ర ప్లానునూ పిపిఎకు ఇవ్వనున్నారు. అలాగే గత వరదలకు డయాఫ్రం వాల్ ముందు ఏర్పడిన గుంటల్లో ఇసుకను వైబ్రేషన్ పద్ధతుల్లో పూడ్చటంపై తక్కువ ఖర్చులో ఎలా పనిచేయాలనే అంశంపై ఒక నివేదిక ఇవ్వనున్నట్లు తెలిసింది. డయాఫ్రం వాల్ ముందు బంకమట్టి ఉన్న ప్రాంతంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై మరో నివేదిక ఇవ్వనున్నారు. గోడకు, మట్టికి మధ్యలో రాళ్లను వేయాలా ? ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అనే అంశాలను వివరించారు. తయారు చేయనున్నారు. దీనిలో ప్రస్తుతం ఉన్న మట్టి వరదలకు, ఒత్తిడికి ఎలా మారుతుంది, దీనివల్ల డయాఫ్రం వాల్‌మీద ఒత్తిడి పడుతుందా లేదా అనే అంశాలనూ ప్రస్తావించనున్నారు. డయాఫ్రం వాల్ గ్యాప్-1లో వరదలు వస్తే తట్టుకునే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలను కూడా వివరించనున్నారు. . దీనిపై త్రీడి ఎనాలసిస్ చేసి నివేదిక తయారు చేయనున్నారు. మొత్తం డ్యామ్ సేఫ్టీ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాన్ని ఇందులో పొందుపరచనున్నారు. ఇసిఆర్ఎఫ్ గ్యాప్-1, గ్యాప్-2ల్లో విస్తరిస్తున్న మట్టి వల్ల డ్యామ్‌పై ఒత్తిడి పడకుండా లిమిట్ ఈక్వలిబిరియ్ మెథడ్(ఎల్ఇఎం) పద్ధతిలో రూపొందించిన నివేదికను పిపిఏకి ఇవ్వనున్నారు. ఆనకట్ట పునాదిపై మట్టి ఒత్తిడికి సంబంధించికూడా నివేదిక రూపొందించనున్నారు. పునాదిలో ఉన్న ఇసుక, మట్టికి సంబంధించి డ్యామ్‌పై ఒత్తిడి లేకుండా ఎలా చర్యలు తీసుకోవాలనే అంశాలను కూడా వివరించనున్నట్లు తెలిసింది. అయితే నివేదికను ఎక్కడా బయటపెట్టకూడదని నిపుణులకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు సూచించినట్లు సమాచారం, అలాగే సిడబ్ల్యుసి ప్రతినిధులు కూడా ఎప్పటికప్పుడు డ్యామ్‌ను పరిశీలించాలని, ఆయా సంస్థలు ఇస్తున్న ప్లానుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకుంటూ ఉండాలని తెలిపారు. . ఏడాదిపాటు తాత్కాలిక పద్ధతిలో నియమించుకున్న నిపుణులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రాజెక్టును పరిశీలించి తగు సూచనలు సలహాలు చేయాలని, పనులు చేపడితే వాటికి సంబంధించిన ప్లానునూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మొత్తం నివేదిక తయారు చేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, దీన్ని పిపిఏ పరిశీలించి ప్లానును అంగీకరించి, ఇచ్చిన ప్లానుకు పరీక్షలు నిర్వహించి అమలుకు సాధ్యమా కాదా అనే అంశాలను ఖరారు చేసేందుకు కనీసం ఏడాదిన్నర పట్టే అవకాశం ఉందని తెలిసింది. అనంతరమే పనులు మొదలు పెడతారని, పనులు ప్రారంభించిన తరువాత పూర్తయ్యేందుకు నాలుగు నుండి ఐదు సీజన్లు(నాలుగు లేదా ఐదేళ్లు) పడుతుందని అధికారులు చెబుతున్నారు.

ఇసుక ఏదీ?

- ఉపాధి లేక నిర్మాణరంగ కార్మికుల అవస్థలు
- ఉచిత ఇసుక విధానం కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి- కృష్ణా, గుంటూరు ప్రతినిధులు
ఇసుక క్వారీలను నిలిపివేయడం పెద్ద సమస్యగా మారింది. ఇళ్లకు చిన్నపాటి మరమ్మతులు కూడా ఇసుక దొరకడం లేదు. భవన నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. దీంతో, ఈ రంగంపై ఆధారపడిన కార్మికుల ఆదాయాలు పడిపోయి రోజువారీ అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోంది. అనుబంధ రంగాలు, వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరిగాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపివేశారు. ఉచిత ఇసుక విధానం పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చినా ఈ అంశంపై విధానపరమైన నిర్ణయం ఇంకా తీసుకోలేదు. దీంతో, ఇసుక కొరత రోజురోజుకూ పెరుగుతోంది. వర్షాకాలం ప్రారంభం అవుతుండడంతో నిర్మాణ రంగానికి ప్రస్తుతం ఇసుక డిమాండ్ ఎక్కువగా ఉంది. క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురిసి ఎగువ నుంచి వరద ప్రవాహం వస్తే రెండు మూడు నెలల పాటు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఇసుక తీసుకునే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నూతన ఇసుక విధానాన్ని త్వరగా ప్రకటించాలని కోరుతున్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ప్రకాశం బ్యారేజీ ఎగువన 48, దిగువన పది ఇసుక రీచ్‌లు ఉన్నాయి. 11 క్వారీల్లో ఇసుక తవ్వకాలు జరిగేవి. ఈ రెండు జిల్లాల్లో నిర్మాణ అవసరాలకు నెలకు సగటున లక్ష టన్నుల వరకు ఇసుక అవసరం. గుంటూరు జిల్లాలో 56 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. తవ్వకాలు నిల్చిపోవడంతో పాత ఇళ్ల మరమ్మతులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడింది. దీంతో, అనుబంధ రంగాలైన ఇటుక, బ్రిక్స్, సిమెంట్, స్టీలు వ్యాపారాలు మందగించాయని దుకాణ యజమానులు చెబుతున్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కోనేరు సెంటర్, చల్లరస్తా సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, రేవతి సెంటర్, చిలకలపూడి జడ్‌పి సెంటర్‌తోపాటు పెడనలోనూ నిర్మాణ రంగ కార్మికుల అడ్డాలు ఉన్నాయి. నాలుగు వేల మంది కార్మికులు రోజువారీ పని కోసం ఈ అడ్డాలకు వస్తుంటారు. గతంలో నెలలో 20 నుంచి 25 రోజులు పని దొరికేది. అయితే, 15 రోజులుగా పనికి పిలిచేవారు లేరని కార్మికులు వాపోతున్నారు. అడ్డాకు వచ్చి పనికి వెళ్లకుండానే తిరిగి వెళ్లిపోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. నిర్మాణరంగంపై రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది, ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 1.30 లక్షల మంది, ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు రెండు లక్షల మంది ఆధారపడి ఉన్నారు. కార్మికులకు నెలలో పది రోజులు కూడా పని దొరకడం గగనంగా మారింది.

నూతన ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆసక్తి!
గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన ఇసుక పాలసీ వివాదంగా మారింది. ప్రభుత్వం ప్రకటించిన ధరకు మార్కెట్లో ఎక్కడా వినియోగదారులకు లభ్యం కాలేదు. కృష్ణా నది నుంచి మచిలీపట్నానికి 40 టన్నుల సామర్థ్యంగల లారీ ఇసుక తీసుకురావడానికి రూ.35 వేలు చెల్లించాల్సి వచ్చేది. దీంతో, భవనాల నిర్మాణానికి వెనుకాడారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వ కొత్త ఇసుక విధాన ప్రకటన కోసం భవన నిర్మాణ కార్మికులు, బిల్డర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

15 రోజులుగా పనుల్లేవు
మూడు నెలలుగా ఇసుక రవాణా నిలిచిపోయింది. చాలా కాలంగా నిల్వ ఉన్న ఇసుకతోనే అరకొరగా నిర్మాణాలు సాగాయి. ఇసుక కొరత తీవ్రమవడంతో 15 రోజులుగా నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. పనుల్లేక రోజు వారీ అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోంది.
-జి.కిరణ్‌కుమార్, తాపీ మేస్త్రీ, నిజాంపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించారు

- అదానీ హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకిచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోండి : సిఎంకు రిటైర్డ్ ఐఎఎస్ ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)
షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అమలులో ఉన్న పీసా, అటవీ హక్కుల చట్టాలు, ఎల్‌టిఆర్ చట్టాలను గత వైసిపి ప్రభుత్వం విచక్షణ లేకుండా ఉల్లంఘించిందని మాజీ విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ విమర్శించారు. ఆదివాసీ ప్రజల ఉద్దేశాలను గౌరవించకుండా, ఎటువంటి కాంపిటీటివ్ బిడ్డింగ్ లేకుండా అదానీ కంపెనీకి రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంతాల్లో హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు చేపట్టడం అక్కడి ఆదివాసీ సమాజానికి ఆశ్చర్యం, బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంగళవారం ఆయన లేఖ ద్వారా తెలిపారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఎర్రవరం ప్రాంతం గనుగుల గ్రామం వద్ద ధారకొండ రిజర్వ్ ఫారెస్ట్‌లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు చేపట్టేందుకు అదానీ కంపెనీకి క్షణాల్లో అనుమతులు ఇవ్వడాన్ని ఆదివాసీ ప్రజలు ఖండించారని వివరించారు. ఆ నిర్ణయం పీసా చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన, ఆదివాసీలకు హాని కలిగించే ప్రాజెక్టుల అనుమతులను కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని అక్కడి ఆదివాసీలు ఆశిస్తున్నారని తెలిపారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలని, రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ కింద, ఆదివాసీ ప్రతినిధులతో కూడిన టిఎసిని నియమించి, వారి సలహాలను తీసుకుని, చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు.

ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీస్ సెంటర్స్ అథారిటీ
(2వ& 3వ అంతస్తు, ప్రగ్నా టవర్స్, గిఫ్ట్ సిటీ, గాంధీనగర్)

ఇ.ఫైల్ నం. ఐఎఫ్ఎస్‌సిఏ-అడ్మిన్/15/2022-జిఎ-పార్ట్-2)
విషయం: ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ లో అసిస్టెంట్ మేనేజర్ (ఆఫీసర్ గ్రేడ్-ఎ)-2024 పోస్టు ను నియమించుట కొరకు ప్రకటన పై ఆన్‌లైన్ దరఖాస్తులు దాఖలుచేయుట కొరకు సమయం పొడిగింపు.
ఐఎఫ్ఎస్‌సిఎ లో ఆఫీసర్ గ్రేడ్-ఎ (అసిస్మెంట్ మేనేజర్) పోస్టు కొరకు నియామకం కొరకు ప్రకటన తేది 27.03.2024 సవరణ తేది 23.04.2024, 06.06.2024 మరియు 19.06.2024 పై దరఖాస్తు ఫీజు ఆన్‌లైన్ చెల్లింపులు మరియు ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుచేయుట కొరకు చివరి తేదీ 12.07.2024నాటికి పొడిగించబడినది, సంబంధితులందరికి ఇది ఒక సమాచారం గా భావించగలరు.
2. తదుపరి వివరాల కొరకు https://www.ifsca.gov.in/Career లాగాన్ చేయండి.
3.సదరు ప్రకటన మరియు తానికి కొనసాగింపుగా జారీచేయబడిన సవరణ యొక్క అన్ని ఇతర నియమ& నిబంధలలో మార్పులేదు.
జెనరల్ మేనేజర్ (అడ్మిన్& హెచ్ఆర్)
CBC 15228/12/0003/2425

GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE DEBTS RECOVERY TRIBUNAL
1st Floor, Sai Baba Street, Dabagardens, Visakhapatnam
O.A.No. 658 OF 2022
Between :
UNION BANK OF INDIA, Seetharampuram Branch, Vijayawada, Krishna District, rep. by its Authorized officer ....Applicant Bank
And :
1. M/S. NM Agro Exports, Reptd, by its Managing Partner Nadenla Hari Rama Krishna and Partner Mandalaneni Pavan Kumar, Sai Nagar, Near Benz Circle, Vijayawada.
2. Mandalaneni Pavan Kumar, S/o. Nageswara Rao, Partner, M/S NM Agro Exports, Sai Nagar, Near Benz Circle, Vijayawada.
3. Mandalaneni Jagadeesh Kumar
4. Mandalaneni Naga Leela
5. Mandalaneni Jhansi Lakshmi ....Defendants
SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION
Whereas, the Applicant Bank instituted an Application under Section 19 of THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993 against the Defendants for Recovery of a sum of mentioned therein together with current and future interest, costs and for other relief's. You are here by summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M. or at such time immediately thereafter according to the convenience of tribunal on 28-08-2024.
2. If you intend to file any documents you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take Notice that, in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 12th day of June, 2024
Signature of the Officer
Authorized to issue summons

HDFC BANK
We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ దీని రిజిష్టర్డు ఆఫీసు:హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లొయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, దీని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.7-169, రాబర్ట్‌సన్‌పేట్, క్రిష్ణ జిల్లా, మచిలీపట్నం-521001,ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ప్రచురణ స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తం రూ.1,38,05,816.83 (రూపాయలు ఒకకోటి ముప్పైఎనిమిది లక్షల ఐదువేల ఎనిమిదివందల పదహారు & ఎనభైమూడు పైసలు మాత్రమే), తదుపరి వడ్డీ మరియు 03.02.2024 నుండి చార్జీలు, ఖర్చులు డిఫాల్ట్ చెందిన విషయంలో పెనాల్ వడ్డీతో తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణగ్రహీతలు: 1) శ్రీమతి సజ్జ శివపార్వతి, (దరఖాస్తుదారు) W/D/O సజ్జ గోపాలకృష్ణ, ఇ.నెం.2-52, నాగాయలంక, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా-521120. 2) శ్రీ సజ్జ గోపాలకృష్ణ, (సహ-దరఖాస్తుదారు) తండ్రి రామ కోటయ్య సజ్జ, ఇ.నెం.2-52, నాగాయలంక, నాగాయలంక మండలం, కృష్ణ జిల్లా-521120. 3) శ్రీ సజ్జ గిరీష్ కుమార్, (సహ-దరఖాస్తుదారు) తండ్రి గోపాల కృష్ణ సజ్జ, ఇ.నెం.2-52, నాగాయలంక, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా-521120. 4) శ్రీ.సుఖవాసి యుగంధర్, (హామీదారు) తండ్రి రామ్మోహన్ రావు సుఖవాసి, ఇ.నెం.9-80-1, నాగాయలంక, నాగాయలంక మండలం, కృష్ణ జిల్లా-521120 వారిని కోరుతూ తేది.03.02.2024నాటి డిమాండ్ నోటీసు (డిమాండ్ నోటీసు) జారీచేశారు.
రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్‌లోని రూల్ 9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని 28-06-2024న స్వాధీనం చేసుకొన్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి 03.02.2024 నాటికి రూ.1,38,05,816.83 (రూపాయలు ఒకకోటి ముప్పైఎనిమిది లక్షల ఐదువేల ఎనిమిదివందల పదహారు & ఎనభైమూడు పైసలు మాత్రమే) మరియు దానిపై ఖర్చులు వడ్డీనిచెల్లించుటకు లోబడి ఉంటుంది.
ఆస్తుల యొక్క షెడ్యూలు:
నాగాయలంక, నాగాయలంక మండలం, అవనిగడ్డ సబ్-రిజిస్ట్రీ, కృష్ణ జిల్లాలోని ఆర్.ఎస్.నెం.104/9లోని ఎక 0.07 1/4 సెంట్లు/ 351 చ.గ.ల ఖాళీ ఇంటి స్థలం మొత్తం, సజ్జ గోపాలక్రిష్ణ (డోర్ నెం.2-52 దగ్గర) వారిపేరునగల దిగువ సరిహద్దులలోపు, తూర్పు: నాగాయలంక పంచాయతీ రోడ్డు కొంత విస్తీర్ణం మరియు10లింకుల వెడల్పు లేన్ కొంత విస్తీర్ణం, దక్షిణం: టి.రాము సైటు, పడమర: వి.రాజేంద్రప్రసాద్ సైటు, ఉత్తరం: ఎస్.రామ కోటయ్య సైటు.
తేది: 28-06-2024 అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఫారం-జి (తేది పొడగించబడినది)
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
మెసర్స్ కస్తూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు దేచేర్ల గ్రామం, ఐ.పంగిడి పంచాయతీ, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని సెరామిక్స్ టైల్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఏ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెం.తోసహా	కస్తూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN AADCK9956H CIN - U26933AP2010PTC117739
2.	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	23-16-44, జైగోపాల్ భవన్, హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్, పిన్-533105
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్‌ఎల్	అందుబాటులో లేదు
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	ప్లాట్ సర్వే నెం.152, 177, దేచెర్ల గ్రామం, ఐ.పంగిడి పంచాయతీ, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-534342
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	700 చదరపు మీటర్లు రోజుకు
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	Rs. NIL
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	3
8.	రెండు సంవత్సరాల అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	rp.karuturiceramics@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	rp.karuturiceramics@gmail.com
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	02 జులై, 2024 (ఒరిజినల్) 10 జూలై, 2024 (పొడగించబడినది)
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేది	12 జులై, 2024 (ఒరిజినల్) 20 జూలై, 2024 (పొడగించబడినది)
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	17 జులై, 2024 (ఒరిజినల్) 25 జూలై, 2024 (పొడగించబడినది)
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	27 జులై, 2024 (ఒరిజినల్) 04 ఆగష్టు,2024 (పొడగించబడినది)
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూయేషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	01 ఆగష్టు, 2024 (ఒరిజినల్) 09 ఆగష్టు,2024 (పొడగించబడినది)
15.	రీసొల్యూషన్ ప్లాన్స్ దాఖలుచేయుట కొరకు చివరి తేది	31 ఆగష్టు, 2024 (ఒరిజినల్) 08 సెప్టెంబర్, 2024 (పొడగించబడినది)
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	rp.karuturiceramics@gmail.com

నాగ భూషన్ భాగవతి, రిజల్యూషన్ ప్రొఫెషనల్ (ఆర్‌పి)
మెసర్స్ కస్తూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
(కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో ఉంది)
Reg. No: IBBI/IPA-001/IP-P00032/2016-17/10085
ఇ.నెం.1-1-380/38, అశోక్ నగర్ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500020
తేది: 02-07-2024
ప్రదేశం: హైదరాబాద్

మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి

- మిస్సింగ్ కేసును 48 గంటల్లో ఛేదించాం
- గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతాం : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి
ఆడపిల్లల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతామని పవన్ కల్యాణ్ చెప్పారు. సోమవారం ఆయన కాకినాడ కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. తన కూతురు అదృశ్యమైందని ఇటీవల ఒక మహిళ తనకు ఫిర్యాదు చేశారని, దీనిపై వెంటనే విచారణ జరపాలని పోలీసులను తాను ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీని పోలీసులు గుర్తించారని, తొమ్మిది నెలల క్రితం అదృశ్యమైన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించడం అభినందనీయమని అన్నారు. జమ్మూలో పోలీసుల సహకారంతో ఆ అమ్మాయిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో ఎంతమంది ఆడపిల్లలు అదృశ్యమైనా కదలిక రాలేదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయన్నారు. ఆర్థిక సంఘం నిధులు సైతం పక్కదారి పట్టాయని విమర్శించారు.
సీనరేజీ నిధులు పంచాయతీలకు అందలేదన్నారు. దీనిపై కేబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను గత ఐదేళ్లుగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. దీంతో, కొన్ని పంచాయతీల్లో కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయన్నారు. పంచాయతీలకు రావాల్సిన నిధులపై దృష్టి పెడతామని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఇసుక అమ్మకం ద్వారానే ఏటా రూ.1000 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వస్తుందన్నారు. దీనిలో పంచాయతీలకు అందాల్సిన ఇసుక సీనరేజ్ వాటా ఐదేళ్లలో ఇదచీశీఅవగవ్వలేదన్నారు.

గిరిజన హాస్టళ్లలో వైద్య శిబిరాలు

- చికిత్స పొందుతున్న విద్యార్థినులకు మంత్రి సంధ్యారాణి పరామర్శ

ప్రజాశక్తి - సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

ఏరియా ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న గిరిజన సంక్షేమశాఖా మంత్రి సంధ్యారాణి

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోనూ, వసతి గృహాల్లోనూ జ్వరాలతో బాధపడే విద్యార్థులుంటే వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యారాణి ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కురుకుట్టి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులను మంగళవారం ఆమె పరామర్శించారు. అందిస్తున్న వైద్యం గురించి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నకుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హాస్టళ్లలో విద్యార్థులకు జ్వరాలు రావడం సహజమేనన్నారు. జ్వరాలు ఉన్న హాస్టళ్లలో వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పోషకాహార లోపం వల్ల కూడా గిరిజన విద్యార్థులు అనారోగ్యానికి గువుతున్నారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంల నియామకం త్వరలో చేపడతామని, దీనికి సంబంధించిన ఉత్తర్వులు నాలుగైదు రోజుల్లో వస్తాయని చెప్పారు. మంత్రి వెంట టిడిపి మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, పాచిపెంట మండలం అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు, మక్కువ మండల అధ్యక్షులు జి వేణుగోపాలరావు ఉన్నారు.

హత్రాస్‌లో మృతుల బంధువుల రోదనలు

గతంలో జరిగిన భారీ తొక్కిసలాటలు

న్యూఢిల్లీ : మంగళవారం ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట భారీ విషాదాన్ని మిగిల్చింది. ఈ విషాద సంఘటన కాకుండా ఇప్పటి వరకూ భారత్‌లో చోటు చేసుకున్న భారీ తొక్కిసలాటల వివరాలు :

- మహారాష్ట్రలోని మంధర్‌దేవి ఆలయంలో 2005లో జరిగిన తొక్కిసలాటలో 340కు పైగా మంది మరణించారు.
- రాజస్థాన్‌లోని చాముండా దేవి ఆలయంలో 2008లో జరిగిన తొక్కిసలాటలో 250 మంది మరణించారు. మరో 425 మందికి పైగా గాయపడ్డారు.
- హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవీ ఆలయంలో 2008లో జరిగిన తొక్కిసలాటలో 162 మంది మరణించారు.
- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో 2023 మార్చి 31న జరిగిన ప్రమాదంలో 36 మంది మరణించారు.
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద 1954లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 800 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 2 వేల మందికి గాయాలయ్యాయి. దేశంలో భారీ తొక్కిలాటల్లో ఇది ఒకటి
- 1994 నవంబర్ 23న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో గోవారి తెగకు చెందిన సుమారు 50 వేల మంది సమావేశమయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. దీంతో జరిగిన తొక్కిసలాటలో 114 మంది మరణించారు. 500 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ అప్పటి మహారాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి మధుకర్ తన పదవికి రాజీనామా చేశారు.
- కేరళలోని శబరిమల ఆలయంలో మకర జ్యోతి దర్శనంలో 1999 జనవరి 14న తొక్కిసలాట జరిగి 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదే ఆలయంలో 2011 జనవరి 14న జరిగిన తొక్కిసలాటలో 106 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారు.
- చెన్నైలోని ఎంజీఆర్ నగర్ పాఠశాలలో జనవరి 18, 2005న అక్కడి ప్రభుత్వం వరద బాధితులకు నిత్యావసర సరకులను పంపిణీ చేసింది. బాధితులంతా ఒక్కసారిగా దూసుకురావడంతో జరిగిన తొక్కిసలాటలో 42 మంది మరణించారు. 37 మందికి గాయాలయ్యాయి.
- మధ్య ప్రదేశ్‌లోని దతియా జిల్లాలోని రత్నగఢ్ మాత ఆలయానికి సమీపాన ఉన్న వంతెన కూలిపోవడంతో 2013 అక్టోబర్ 13న 115 మంది ప్రాణాలు కోల్పోయారు. 110 మందికి పైగా గాయపడ్డారు.
- బీహార్‌లోని పాట్నాలో దసరా వేడుకల్లో భాగంగా గాంధీ మైదాన్‌లో 2014 అక్టోబర్ 3న జరిగిన తొక్కిసలాటలో 32 మంది ప్రాణాలు కోల్పోయారు.

మహారాష్ట్రలోని మంధర్‌దేవి ఆలయంలో 2005లో...

- ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలోని గోదావరి పుష్కరాల సందర్భంగా 2015 జులై 14న జరిగిన తొక్కిసలాటలో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికి గాయాలయ్యాయి.
- మహారాష్ట్రలోని ముంబయిలోని ఎల్ఫిన్‌స్టోన్ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌ల మెట్ల మార్గంలో జరిగిన తొక్కిసలాటలో 23 మంది మరణించారు. మరో 39 మందికి గాయాలయ్యాయి. 2017 సెప్టెంబర్ 29న ఈ ఘటన జరిగింది.
- పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో 2018 అక్టోబర్ 19న రావణ దహనం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 61 మంది ప్రాణాలు కోల్పోయారు.
- 2022 జనవరి 1న జమ్ముకాశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాట చోటు చేసుకొని 12 మంది ప్రాణాలు విడిచారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు.

సంపాదకీయం

జగజ్జేత భారత్

అద్భుతమైన ఆటతీరు, ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం చేజారిపోకూడదన్న కసి, తీవ్రమైన ఒత్తిళ్లలోసైతం చక్కటి మనోనిబ్బరాన్ని ప్రదర్శించగల ఆటగాళ్ల పరిణతి భారత్‌ను రెండోసారి పొట్టి క్రికెట్‌లో జగజ్జేతగా నిలిపాయి. టి-20 ప్రపంచకప్‌లో భారత్ చిరస్మరణీయమైన విజయం సాధించింది. ఏడు నెలల క్రితం వన్డే ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరుకుని, కంగారూల చేతిలో పరాజయం పాలైన బాధ నుంచి కోలుకుని, ఈ టోర్నీలో టీమిండియా అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. తొలిసారి టి-20 ప్రపంచకప్ ఫైనల్లో అడుగుపెట్టి టైటిల్‌ను చేజిక్కించు కోవాలని తహతహలాడిన సఫారీలు చివరిలో తడబడినా మంచి పోరాటపటిమను కనబ రిచారు. భారత జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్‌కోహ్లీ, రవీంద్ర జడేజా టి-20 నుంచి నిష్క్రమణకు ఇదే మంచి తరుణంగా భావించి రిటైర్మెంట్ ప్రకటించారు.

అసాధారణ, అద్భుత విజయాలెన్నో సాధించినా... విశ్వవిజేతగా నిలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో కపిల్‌దేవ్ నేతృత్వంలో వన్డే ప్రపంచకప్, మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలో 2007లో టి-20లలో, 2011లో వన్డేల్లోనూ ప్రపంచ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది. 2013లో ఇంగ్లండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీతో ఆ కొరత కూడా తీరింది. 37 ఏళ్ల 60 రోజుల వయసులో అత్యధిక వయసున్న కెప్టెన్‌గా టి-20 ట్రోఫీని సాధించిన రోహిత్ శర్మ... భారత్‌కు ప్రపంచ కప్ అందించిన మేటి కెప్టెన్లు కపిల్, ధోనీ సరసన చేరాడు.

పుష్కలంగా విజయావకాశాలతో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నా... ఏదో ఒక దశలో వైఫల్యం భారత జట్టును 11 ఏళ్లుగా వెంటాడుతోంది. కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ కాంబినేషన్‌లో... వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్స్‌లోనూ, గత ఏడాది నవంబర్‌లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ మంచి ఫామ్‌లో ఉన్నా... ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భంగపాటుకు గురైంది. ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడకుండా ఫైనల్‌కు ఇరు జట్లు చేరుకోవడం టి-20లలో గతంలో ఎన్నడూ జరగలేదు. ఆ చరిత్రను తిరగరాసిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు తుది వరకూ నువ్వా.. నేనా.. అన్నట్లు ఫైనల్లో పోరాడాయి. కెప్టెన్‌గానే కాకుండా, ఆటగాడిగానూ రోహిత్ శర్మ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించాడు. అద్భుత ఆటగాడు విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుస మ్యాచ్‌ల్లో విఫలమైనా, కీలకమైన మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడు. ఫైనల్‌కు ముందు ఏడు మ్యాచ్‌ల్లో 75 పరుగులు చేసిన కోహ్లీ... ఫైనల్‌లో ఒక వైపు వికెట్లు పడిపోతున్నా... 76 పరుగులు చేసి భారత్ విజయానికి గట్టి పునాది వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని తన 14 ఏళ్ల టి-20 కెరీర్‌కు తుది వీడ్కోలు పలికాడు. ఘోర రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన రిషబ్ పంత్... మునుపటి స్థాయిలో బ్యాటింగ్‌లో, కీపింగ్‌లో తన సత్తా చాటాడు. ఒక దశలో భారత్ ఓటమి అంచుల వరకూ వెళ్లిపోగా.. తొలిసారి టి-20 ఫైనల్‌కు చేరుకున్న దక్షిణాఫ్రికా పటిష్టంగా కనిపిం చింది. ఆరు వికెట్లు చేతిలో ఉండగా, 30 బంతుల్లో 30 పరుగులు చేయాల్సిన తరుణంలో హార్దిక్‌పాండ్యా కీలకమైన క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌లాంటి ముగ్గురి వికెట్లు పడగొట్టడం మ్యాచ్‌లో టర్నింగ్ పాయింట్. 4.17 ఎకానమీతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కించుకోవడంతోపాటు జస్ప్రీత్ బూమ్రా ఫైనల్లోనూ ప్రత్యర్థులను తన బంతులతో బెంబేలెత్తించాడు. బౌండరీ దాటుతున్న బంతిని చేజిక్కించుకుని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ క్యాచ్ ఆటను మలుపు తిప్పింది. ఆఫ్ఘన్ జట్టు ఆటగాడు ఫరూఖీతోపాటు 17 వికెట్లు తీసి అత్యధిక వికెట్ల క్లబ్‌లో ఇండియా యువ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ స్థానం సంపాదించుకున్నాడు. ఇలా అందరి ఆటా... జగజ్జేతగా జట్టును నిలిపింది. దేశ విదేశాల్లోని భారత క్రికెట్ క్రీడాభిమానుల ఆనందోత్సాహాలు, సంబరాలు మిన్నంటాయి.

ఎన్నో సవాళ్లను అధిగమించి పాకిస్తాన్ శరణార్థి శిబిరాల్లో క్రికెట్ నేర్చుకున్న ఆఫ్ఘన్ కుర్రాళ్లు... తమ పాలకులను అతికష్టం మీద ఒప్పించి... సెమీ ఫైనల్‌కు చేరుకోవడం స్ఫూర్తిదాయకం. ఆతిథ్య దేశాల్లో ఒకటైన అమెరికా సూపర్-8 దశకు చేరుకోవడం, పాక్‌లాంటి జట్టును సైతం ఓడించడం చిన్న విషయం కాదు. అద్భుత ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల వెలితిని యువ ఆటగాళ్లు భర్తీ చేసి మరిన్ని విజయాలను చేకూర్చుతారని ఆశిద్దాం.

మంచి మాట

ఏ విషయాన్నయినా
నిగ్రహం కోల్పోకుండా
వినగలిగే సామర్థ్యాన్ని
విద్య ప్రసాదిస్తుంది.

- రాబర్ట్ ఫ్రాస్ట్,
అమెరికన్ కవి.

ఐఎంఎఫ్ భారాలకు కెన్యాలో ప్రతిఘటన !

అంతర్జాతీయం

జనంపై భారాలు మోపుతూ పార్లమెంటు ఆమోదించిన విత్త బిల్లుకు వ్యతిరేకంగా జూన్ 25న కెన్యాలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా 26 మంది కాల్పుల్లో మరణించగా అనేక మంది గాయపడినట్లు దేశ మానవ హక్కుల కమిషన్ ప్రకటించింది. మృతుల సంఖ్య 39 దాటినట్లు వార్తలు వచ్చాయి. దేశ పార్లమెంటు భవనానికి నిరసనకారులు నిప్పు పెట్టటంతో సహా అనేక చోట్ల లూటీలు, దహనకాండకు పాల్పడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో బిల్లుపై తాను సంతకం పెట్టటం లేదంటూ అధ్యక్షుడు విలియమ్స్ రూటో ప్రకటించాడు. అయినప్పటికీ నమ్మకం లేక రాజీనామా చేయాలని కోరుతూ జులై రెండున తిరిగి ప్రదర్శనలకు పిలుపు ఇచ్చారు. రాజధాని నైరోబీలో పెద్ద ఎత్తున భద్రతా బలగాలను మోహరించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకులను బ్రెట్టన్ ఉడ్ కవలలు అంటారు. అక్కడ జరిగిన సమావేశాల్లో అవి పుట్టాయి గనుక ఆ పేరు వచ్చింది. ప్రజా కంటకుల పుట్టుక కూడా మామూలుగానే జరిగినప్పటికీ వారు పెరిగి పెద్దవారైన తరువాత మాత్రమే సమాజానికి ముప్పుగా చివరకు జనం చేతిలో తుప్పుగా మారతారు. కానీ ఈ కవలలు అలాంటివి కాదు. పుట్టుకతోనే వాటి దగ్గరకు వెళ్లిన దేశాలకు స్పాట్ పెడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను తమ విధానాలకు ముఖ్యంగా విద్యుత్ సంస్కరణలకు ఒక ప్రయోగశాలగా మార్చిన సంగతి తెలిసిందే. వాటికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమం, పర్యవసానంగా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో పరాజయం పాలైన విషయాన్నీ వేరే చెప్పనవసం లేదు.

ఎం. కోటేశ్వరరావు

ఆఫ్రికా ఖండంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఒక దేశం కెన్యా. హిందూ మహా సముద్ర తీరంలో ఉన్న ఈ దేశ జనాభా 5.22 కోట్లు. రాజధాని నైరోబీ. ఐరోపా సామ్రాజ్యవాదుల వలసగా ఉంది. బ్రిటీష్ పాలకులు తొలుత తమ రక్షక ప్రాంతంగా, తరువాత వలసగా మార్చారు. 1952 నుంచి ప్రారంభమైన మౌమౌ విప్లవంగా పిలిచిన ఉద్యమం కారణంగా 1963లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. ఆఫ్రికాలో ఆర్థికంగా అభివృద్ధి, ప్రజాస్వామిక వ్యవస్థతో స్థిరంగా ఉన్న దేశంగా చెబుతారు. అలాంటిది గతంలో ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చిన జనాలపై భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో 30 మందికి పైగా మరణించారని, నేరస్థ ముఠాల చేతుల్లో గితురాయి అనే చోట 250 మంది మరణించినట్లు, వారి మృత దేహాలను కూడా లభ్యం కావటం లేదని, అనేక మంది అపహరణలకు గురైనట్లు వార్తలు వచ్చాయి. పౌరులపై భారాలను మోపే ఆర్థిక బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిన వెంటనే ఆందోళన తలెత్తింది. దాంతో బిల్లును నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు విలియం రూటో ప్రకటించినప్పటికీ నివురుగప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. అతగాడి మాటల మీద తమకు నమ్మకం లేదంటూ రూటో రాజీనామా చేసి గద్దె దిగాల్సిందేనంటూ యువత అనేక పట్టణాల్లో ప్రదర్శనలు జరిపింది. మిలిటరీ కవాతులతో భయపెట్టాలని చూసినా బెదరటం లేదు. మరో శ్రీలంకగా మారినా ఆశ్చర్యం లేదు.

> దేశం అప్పులపాలైంది. దేశ, విదేశీ అప్పు 80 బిలియన్ డాలర్లు దాటింది. వాటిని గడువు లోపల తీర్చే పరిస్థితి కనిపించటం లేదు. దివాలా ప్రకటిస్తే పరిస్థితి మరింత దిగజారుతుంది. దాంతో ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు దగ్గరకు వెళ్లింది. మేం చెప్పిన షరతులకు అంగీకారం తెలిపితే ఇబ్బందుల నుంచి బయట పడవేస్తామని అవి చెప్పాయి. ఆ మేరకు ప్రభుత్వం 2021లో ఒప్పందం చేసుకుంది. బ్రెట్టన్‌ఉడ్ కవలలు, ఇతర అంతర్జాతీయ సంస్థలన్నీ ముందుగా అప్పెలా తీరుస్తారో చెప్పమంటాయి. వెంటనే, మీరేమీ చెప్పలేరుగానీ మేం చెప్పినట్లు చేయండి, వాటికి మీ పేరు పెట్టుకోండి అంటాయి. ఇదిగో అలాంటి ఒప్పందంలో భాగంగానే కెన్యా పార్లమెంటు ఆమోదించిన 2024 విత్త బిల్లు. దాని ప్రకారం నిత్యావసర వస్తువులు, పిల్లలకు మార్చే డైపర్లతో సహా అనేక వస్తువులపై ఎడాపెడా పన్నులను పెంచాలని ప్రతిపాదించారు. ఇప్పటికే పెరిగిన నిరుద్యోగం, ధరల పెరుగుదలతో అతలాకుతలంగా ఉన్న పరిస్థితి మరింత దిగజారనుందనే భయంతో జనం నిరసనలకు దిగారు. ఆగ్రహం ఎలా ఉందంటే పార్లమెంటు భవనానికి నిప్పు పెట్టారు. ఎంపీలందరూ బతుకు జీవుడా అంటూ పారిపోయారు.

ఎందుకీ పరిస్థితి వచ్చింది? దేశం అప్పులపాలైంది. దేశ, విదేశీ అప్పు 80 బిలియన్ డాలర్లు దాటింది. వాటిని గడువు లోపల తీర్చే పరిస్థితి కనిపించటం లేదు. దివాలా ప్రకటిస్తే పరిస్థితి మరింత దిగజారుతుంది. దాంతో ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు దగ్గరకు వెళ్లింది. మేం చెప్పిన షరతులకు అంగీకారం తెలిపితే ఇబ్బందుల నుంచి బయట పడవేస్తామని అవి చెప్పాయి. ఆ మేరకు ప్రభుత్వం 2021లో ఒప్పందం చేసుకుంది. బ్రెట్టన్‌ఉడ్ కవలలు, ఇతర అంతర్జాతీయ సంస్థలన్నీ ముందుగా అప్పెలా తీరుస్తారో చెప్పమంటాయి. వెంటనే, మీరేమీ చెప్పలేరుగానీ మేం చెప్పినట్లు చేయండి, వాటికి మీ పేరు పెట్టుకోండి అంటాయి. ఇదిగో అలాంటి ఒప్పందంలో భాగంగానే కెన్యా పార్లమెంటు ఆమోదించిన 2024 విత్త బిల్లు. దాని ప్రకారం నిత్యావసర వస్తువులు, పిల్లలకు మార్చే డైపర్లతో సహా అనేక వస్తువులపై ఎడాపెడా పన్నులను పెంచాలని ప్రతిపాదించారు. ఇప్పటికే పెరిగిన నిరుద్యోగం, ధరల పెరుగుదలతో అతలాకుతలంగా ఉన్న పరిస్థితి మరింత దిగజారనుందనే భయంతో జనం నిరసనలకు దిగారు. ఆగ్రహం ఎలా ఉందంటే పార్లమెంటు భవనానికి నిప్పు పెట్టారు. ఎంపీలందరూ బతుకు జీవుడా అంటూ పారిపోయారు. అయినా 'తగ్గేదే లే' అన్నట్లుగా అధ్యక్షుడి వైఖరి ఉండటంతో ఆందోళన విస్తరించింది. దాంతో బిల్లు మీద సంతకం చేయటం లేదని ప్రకటించాడు. ఇదంతా ఒక నాట కమని, వ్యవధి తీసుకొనేందుకు వేసిన పాచిక అని చెబుతున్నారు. నిజానికి జనంలో ఆగ్రహం ఇప్పటికిప్పుడు పెరిగింది కాదు. కరోనాకు ముందు పరిస్థితి దిగజారటం ప్రారంభమైంది, కరోనా మరింత దెబ్బ తీసింది. అనేక మంది యువతకు ఉపాధి పోయింది. గతేడాది వేసవిలోనే పన్నుల వ్యతిరేక నిరసనలు జరిగాయి. ఉపాధి, పరిశ్రమలు పెద్దగా పెరగకపోయినా అనేక దేశాల్లో విదేశీ సంస్థలు ఇచ్చే రుణాలు, వాటితో పాటు దొరకే ముడుపులకు ఆశపడి ఆర్థిక వ్యవస్థ అవసరాలతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున రోడ్ల వంటి మౌలిక సదుపాయాలకు గాను దొరికిన మేర అప్పులు చేసిన దేశాలలో కెన్యా ఒకటి.రెండువేల సంవత్సరాల ప్రారంభంలో విదేశాల నుంచి తీసుకున్న భారీ మొత్తాలను ఆర్థిక వృద్ధికి ఖర్చు పెట్టలేదు. దానికి తోడు వరదలు, కరోనా జత కలిశాయి.

దివాలాకోరు ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న అన్ని వర్ధమాన దేశాల మాదిరే కెన్యా కూడా ఉంది. ప్రపంచంలో మూడు వందల కోట్ల మంది జనాభా ఉన్న దేశాలు ప్రజారోగ్యం, వైద్యం వంటి వాటికి చేస్తున్న ఖర్చు కంటే రుణాల అసలు, వడ్డీలు తీర్చటానికి ఎక్కువ మొత్తాలను ఖర్చు చేస్తున్నట్లు ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ అధ్యక్షుడు బినాయి ఫెర్ నౌరోజీ చెప్పాడు. వలసవాద అవశేషాలు, అవినీతి, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం, విత్త దుర్వినియోగం. పెరిగిన ఆర్థిక, తెగల మధ్య అసమానతల వంటి అంశాలు కెన్యాను పట్టి పీడిస్తున్నాయి. వీటన్నింటినీ తొలగించి మంచి రోజులను తెస్తానంటూ అనేక సంవత్సరాలు మంత్రిగా, ఐదేళ్ల పాటు ఉపాధ్యక్షుడిగా పని చేసిన విలియం రూటో 2022 ఎన్నికల్లో అధ్యక్షుడయ్యాడు. రెండు సంవత్సరాల్లోనే తన నిజ స్వరూపాన్ని ప్రదర్శించి ప్రజా వ్యతిరేకిగా రుజువు చేసుకున్నాడు. తాజా విత్త బిల్లును ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఉద్దేశించారు. దానికిగాను పొదుపు అని ముద్దు పేరు పెట్టారు. "చూడండి...నా కార్యాలయ ఖర్చుకే కోత పెడుతున్నా..." అంటూ రూటో ప్రకటించాడు. ఇదంతా జనం మీద మోపే భారాలకు నాంది. ప్రపంచంలో పొదుపు చర్యలు ఎక్కడ తీసుకున్నప్పటికీ తొలుత కోతల వేటు పడేది సామాన్యులు, వారికి ప్రభుత్వం చేసే ఖర్చుల మీదే. అన్నింటికీ ఒక్కసారే కోత పెడితే జనం సహించరు. చేదు మాత్రను మింగించటం అలవాటు చేసినట్లుగా దశల వారీ మొదలు పెడతారు. కెన్యా రాబడిలో 60 శాతం రుణాలు తీర్చేందుకే పోతోంది. అందువలన నేరుగా చేసే నగదు బదిలీల మొత్తాల కోత, చివరకు బడి పిల్లల మధ్యాహ్న భోజన ఖర్చునూ తగ్గించనున్నారు.

పశ్చిమ దేశాలకు, ప్రత్యేకించి అమెరికా తొత్తుగా అధ్యక్షుడు విలియమ్ రూటో వ్యవహరిస్తున్నాడని కెన్యా కమ్యూనిస్టు పార్టీ విమర్శించింది. గద్దె దిగేవరకూ ఆందోళన చేస్తామని ప్రకటించింది. రాజీనామా మినహా మరొకదాన్ని అంగీకరించేది లేదంది. గాజాలో మారణకాండ జరుపుతున్న యూదు దురహంకార ఇజ్రాయిల్ పాలకులకు, ఉక్రెయిన్ వివాదంలో నాటోకు మద్దతు ఇచ్చాడు. ఇటీవల కెన్యాను నాటో ఏతర భాగస్వామిగా ప్రకటించారు. సిఐఏ అల్లుతున్న కతలన్నింటినీ వల్లిస్తున్నాడు. అమెరికా మిలిటరీ కార్యకలాపాలకు మండా అనే దీవిని అప్పగించాడు. దేశీయంగా ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు జరుపుతున్నట్లు కమ్యూనిస్టు పార్టీ పేర్కొన్నది. ఒకసారి పార్లమెంటు ఆమోదించిన బిల్లును వెనక్కు తీసుకోవటానికి రాజ్యాంగం అనుమతించదని, ఒక వేళ అధ్యక్షుడు వెనక్కు పంపితే మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రతిపాదనను ఆమోదిస్తే అది చట్టమై కూర్చుంటుందని చెప్పింది. పార్లమెంటు బిల్లును ఆమోదించిన తరువాత 14 రోజుల్లో అధ్యక్షుడు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. లేదా సవరణలు చేయాలంటూ వెనక్కు పంపాలి.

రొట్టెలపై 16, వంట నూనెలపై 25 శాతం పన్ను ప్రతిపాదించారు. ఆర్థిక లావాదేవీలపై దశలవారీ పన్ను పెంపుదల, మోటారు వాహనాల ధరలో రెండున్నర శాతం ప్రతి ఏటా పన్ను కొత్తగా విధింపు, పర్యావరణానికి హాని కలిగించే వృధా ఉత్పత్తులపై పన్ను ప్రతిపాదించారు. దీనిలోనే దిగుమతి చేసుకొనే ఎలక్ట్రానిక్ వస్తువులు, శానిటరీ పాడ్‌ల మీద పన్ను ప్రతిపాదించారు. జిఎస్‌టి 16 శాతం, ఆసుపత్రుల్లో వాడే పరికరాలు, నిర్మాణ సామగ్రి మీద కూడా పన్ను ప్రతిపాదించారు. ఉద్యోగుల వేతనాలపై గరిష్ట పన్ను మొత్తాన్ని 30 నుంచి 35 శాతానికి పెంచగా, కొత్తగా 1.5 శాతం ఇంటి పన్ను, వైద్య బీమా పేరుతో 2.75 శాతం, ఇంధనంపై ఎనిమిది శాతంగా ఉన్న పన్నును 16 శాతానికి పెంచుతూ ప్రతిపాదించారు. పన్నుల పెంపుదల బాధాకరమే అయినప్పటికీ మన స్వాతంత్ర్య సమర యోధులు గర్వపడాలంటే జనం త్యాగాలు చేయాల్సి ఉంటుందని అధ్యక్షుడు సమర్థించుకున్నాడు. తనకు గత ప్రభుత్వం నుంచి 65 బిలియన్ డాలర్ల అప్పు వారసత్వంగా వచ్చిందన్నాడు. రానున్న కాలంలో పన్ను వసూలు రోజులను కూడా పాటించాల్సి ఉంటుందేమో అంటూ జోకులు వేశాడు. ఏడాది కాలంలో 40 సార్లు విదేశీ పర్యటనలు జరిపిన రూటో అట్టహాసంగా ఎంతో ఖర్చు చేశాడు. ఎందుకీ పర్యటనలు అంటే పెట్టుబడుల సాధన, ఉద్యోగ అవకాశాలను వెతికేందుకు అని సమర్థించుకున్నాడు. ఇదే సమయంలో అనేక సంస్థలు మూతబడి వేలాది మందికి ఉపాధి పోయింది. రానున్న రోజుల్లో ఇంకా కార్యకలాపాలను కుదించవచ్చని కెన్యా యజమానుల సంఘం పేర్కొన్నది. జనం దగ్గర డబ్బు లేక రోజుకు ఏడు వందల గ్యాస్ సిలిండర్లు అమ్మే తాను ప్రస్తుతం రెండు వందలకు పడిపోయినట్లు, తన దగ్గర ఉన్న సిబ్బందిని ఆ మేరకు తగ్గించినట్లు ఒక సంస్థ యజమాని చెప్పాడు. ప్రభుత్వ సిబ్బంది పన్ను వసూలు పేరుతో వ్యాపారులను వేధిస్తున్నట్లు చెప్పాడు. గత పాలకుల హయాంలో జరిగిన అవినీతి, ఆశ్రిత పక్షపాతం, జనాన్ని పట్టించుకోకపోవటం వంటి అంశాలను తీసుకొని తాము వస్తే మంచి రోజులు తెస్తామని చెప్పి, అంతకంటే ఎక్కువ భారాలు మోపిన వారిని చరిత్రలో ఎందరో ఉన్నారు. శ్రీలంకలో తాము అభిమానించిన దేశాధ్యక్షుడినే జనం చివరకు తరిమి కొట్టిన తీరును చూశాము. కెన్యాలో ప్రతిపాదించిన భారాలను రద్దు చేస్తే సరే లేకుంటే ఏం జరుగుతుందో చెప్పలేము.

ఆదర్శనేత అల్లూరు సత్యనారాయణ

సందర్భం

సిపిఎం రాష్ట్ర నాయకులు కా॥ అల్లూరు సత్యనారాయణ మరణించి జులై నాల్గవ తేదీకి 10 సంవత్సరాలైంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో అల్లూరు ఒకరు. ఆయన మరణించి దశాబ్దం గడిచిపోయినా ఆయన చేసిన కృషి సజీవంగా ఉంది. దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య, జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఉద్దరాజు రామం స్ఫూర్తితో ఆర్.సత్య నారాయణ రాజు (ఆర్.ఎస్), అన్నే వెంకటేశ్వరరావు, దిగుపాటి సాల్మన్‌రాజు, దిగుపాటి ప్రకాశరావు, ఈది రామారావు (స్టీవెన్) మహ్మద్ మీరా, అన్నే అనసూయ, గాదిరాజు శ్రీరామరాజు, భోగవల్లి రాజారావు తదితర నాయకులతో కలసి జిల్లా సిపిఎం నిర్మాణంలో ఎంతో ముఖ్య పాత్ర నిర్వహించారు. అల్లూరు 1927 ఆగస్టు ఒకటిన తూర్పు గోదావరి జిల్లా సఖినేటిపల్లిలో జన్మించారు. పుట్టింది భూస్వామ్య కుటుంబం అయినా మలికిపురంలో ఆరో తరగతి చదువుతుండగా ఆ గ్రామంలో కూలీలు ఎర్ర జెండాలతో చేసిన ప్రదర్శన, పాడిన పాటల పట్ల ఆకర్షితులై తొలిసారిగా ఎర్రజెండా పట్టారు. 2014 జులై నాలుగున చనిపోయే వరకు ఎర్రజెండా ఇచ్చిన స్ఫూర్తితో పేదల పక్షపాతిగా నిలిచారు. ఉద్యమాన్ని ఎన్నో కష్టాలకోర్చి నిర్మించారు.

బి. బలరాం

ఐదో తరగతి వరకు సఖినేటిపల్లి, ఆరో తరగతి మలికిపురం, హైస్కూలు చదువు నర్సాపురం టేలర్ స్కూలు, కళాశాల విద్య భీమవరంలో (నాటి డబ్ల్యు.జి.బి. "వెస్ట్ గోదావరి భీమవరం కాలేజి". అదే నేటి డిఎస్ఆర్ కళాశాల) సాగింది. హైస్కూలులో చదివే సమయంలోనే క్విట్ ఇండియా (1942) ఉద్యమ ప్రభావం అల్లూరుపై తీవ్రంగా పడింది. స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొని బ్రిటిష్ వాడ్ని వెళ్లగొట్టాలన్న ఆకాంక్ష బలపడింది. విద్యార్థి నాయకునిగా రాజకీయ ప్రస్థానానికి బీజం పడింది.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోలీస్ స్టేషన్లపై దాడి ఆయుధాలు స్వాధీనం వంటి సాహసోపేత చర్యలు అల్లూరు సత్యనారాయణపై ప్రగాఢ ముద్ర వేశాయి. ఉత్సాహం, ఉత్తేజం, స్ఫూర్తి మనసు నిండా నింపుకుని త్యాగపూరిత జీవితానికి నాందీ ప్రస్తావన పలికారు. కడవరకు నమ్మిన ఆశయానికి కట్టుబడి నిరాడంబర జీవితం గడిపారు.

బ్రిటిష్ ప్రభుత్వ నిషేధాజ్ఞలు, 144 సెక్షన్ ధిక్కరించి ధైర్యంగా పాల్గొన్నారు. పోలీసుల చేతిలో తీవ్రంగా లాఠీ దెబ్బలు తిన్నారు. నిర్బంధాన్ని తట్టుకొని నిలబడే సాహసోపేత జీవనానికి ఈ ఘటనతో అంకురార్పణ జరిగింది.

నర్సాపురం టేలర్ హైస్కూల్లో విద్యార్థిగా ఉన్న కాలంలో 1943లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. నర్సాపురంలో, భీమవరంలో విద్యార్థి శాఖలకు కార్యదర్శిగా పని చేశారు. భీమవరం కాలేజీలో ఇంటర్ పూర్తి చేసి తన యావజ్జీవితాన్ని పీడిత ప్రజల విముక్తికి, విప్లవోద్యమానికి పూర్తి కాలం కార్యకర్తగా భాధ్యతలు తీసుకున్నారు. కుటుంబం నుంచి తన వాటాగా వచ్చిన ఆస్తిని అమ్మేసి ఆ మొత్తాన్ని పార్టీకి ఇచ్చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1945లో కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం విధించి, నాయకులను కిరాతకంగా కాల్చి చంపుతున్న రోజుల్లో కామ్రేడ్ పేరేప మృత్యుంజయుడు (పశ్చిమ గోదావరి జిల్లా తొలి అమరవీరుడు)తో ఏర్పడ్డ పరిచయంతో పార్టీ బాధ్యతల స్వీకారానికి తొలి అడుగైంది. తొలుత నర్సాపురం ప్రాంత బాధ్యుడుగా, తరువాత నర్సాపురం తాలూకా రహస్య కమిటీ సభ్యుడుగా తదనంతరం 1953లో నర్సాపురం తాలూకా కమిటీ కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టారు.

వయస్సులో, అనుభవంలో చిన్నవాడయినా బాధ్యతల నిర్వహణలో చూపిన పట్టుదల, అంకిత భావం సీనియర్ నాయకులతో సైతం శభాష్ అనిపించుకునేలా చేశాయి. 1953లో అల్లూరు సత్యనారాయణ పార్టీ నర్సాపురం తాలూకా కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి పార్టీలో జిల్లా కమిటీ సభ్యునిగా, పార్టీ చీలిక అనంతరం 1968 నుండి 1994 వరకు 25 సంవత్సరాలు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శిగా పని చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగాను రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యునిగానూ బాధ్యతలు నిర్వహించారు. జిల్లాలో విద్యార్థి దశలో విద్యార్థి ఉద్యమం, ఆ తరువాత వ్యవసాయ కార్మిక కార్మికోద్య మాల నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారు. సిఐటియు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పని చేశారు. రైసుమిల్లులు, అట్టల ఫ్యాక్టరీల కార్మికులు, ఆర్.టి.సి పోర్టర్స్, గోడౌన్స్ హమాలీలు రాష్ట్రవ్యాప్త సంఘాలుగా, ఫెడరేషన్లుగా ఏర్పడటంలో ఎంతో కృషి చేశారు. మెరుగైన వేతనాలు, సౌకర్యాలతో అగ్రిమెంట్లు సాధించడంలో, రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్మించడంలో అల్లూరి ఆయా కమిటీలకు గైడెన్సు ఇవ్వడమేగాక, ప్రత్యక్ష పాత్ర వహించారు. అదేవిధంగా జిల్లాలో వేలాది కార్మికుల ఆదరాభిమానాలు, మన్ననలు పొందారు.

జులై 4 అల్లూరు వర్ధంతి

క్రమశిక్షణకు మారు పేరైన అల్లూరు సత్యనారాయణ పార్టీ క్రమ శిక్షణా సంఘమైన అఖల భారత కంట్రోల్ కమిషన్ సభ్యులుగా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు పార్టీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృంద సభ్యునిగా చైనాలో పర్యటించారు.1950-51 కాలంలో కన్పిస్తే కాల్చివేసే క్రూర నిర్బంధ కాలంలో అనేకసార్లు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో దళిత, బి.సి పేటలు అల్లూరును కంటికి రెప్పలా కాపాడుకున్నాయి. పలు ఉద్యమాలు, పోరాటాల సందర్భంగా అరెస్టు అయ్యి రెండు సంవత్సరాలకు పైగా జైలు జీవితం, పలు దఫాలు నెలలు తరబడి రహస్య జీవితం గడిపారు. కష్టాలకు ఏ మాత్రం జంకకుండా నిర్బంధ కాలంలో ఎంతో ధైర్యంగా రహస్యంగా ఉద్యమాన్ని నిర్మించారు. చించినాడ, కలగంపూడి, కాజ, గ్రామాల్లో కాంగ్రెస్ పెత్తందారీ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పేదల మహాపోరాటంలో ముఖ్య పాత్ర వహించారు.

జిల్లాలో చురుకైన వారిని గుర్తించడం, ఆప్యాయంగా చేరదీయడం వారిని కార్యకర్తలుగా, నాయకులుగా తయారు చేయడంలో అలూరు ముఖ్య భూమిక పోషించారు. కార్యకర్తల, నాయకుల బాగోగులు ప్రత్యేక శ్రద్ధతో చూసేవారు. ఎన్నో విలువైన సూచనలు, సలహాలు ఇచ్చేవారు. సమస్యలపై లోతైన అధ్యయనం చేసేవారు. ఇది అల్లూరు ప్రత్యేకత. ఎంతో సౌమ్యుడైనా కార్మికులు, పేద ప్రజల ప్రయోజనాలు, శ్రామికవర్గ సిద్ధాంతం, కార్మికవర్గ దృక్పథం విషయాల్లో ఏనాడూ రాజీ పడలేదు. యజమానులను ఒప్పించడంలో ఆయన నేర్పరితనం అందర్నీ ఆకట్టుకునేది. జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అల్లూరును అందరూ గౌరవిస్తారు.

సాంప్రదాయ కుటుంబం నుండి వచ్చిన అల్లూరు మన్మోహినితో 1952లో వివాహమైంది. ఆమెను ప్రోత్సహించి ఉద్యమ నాయకురాలిగా బాధ్యతలు నిర్వహించేలా చేయడంలో ముఖ్య పాత్ర వహించారు. అందరూ ఆప్యాయంగా అమ్మాజీగా పిలుచుకొనే మన్మోహిని జిల్లా మహిళా ఉద్యమాన్ని నిర్మించడంలో ఎంతో శ్రమించారు. అంతేగాక అల్లూరుకు చేదోడు వాదోడుగా నిలిచారు. జిల్లా, రాష్ట్ర బాధ్యతలు నిర్వహించారు. అల్లూరు దంపతులు తమ కుటుంబ సభ్యులను అభ్యుదయ వాదులుగా, పార్టీ అభిమానులుగా తీర్చిదిద్దారు. బంధువులు, మిత్రులపై సైతం మంచి ప్రభావం పడేలా చేశారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా అంకిత భావంతో కృషి చేసిన ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుదాం.

/ వ్యాసకర్త సిపిఎం పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి,
సెల్: 9490098551/

జనవాక్యం

ఎస్.ఎం.ఎస్ చార్జీల మోత

ఈ మధ్య బ్యాంకులవారు ఎస్.ఎం.ఎస్ చార్జీల మోత మోగించడం మరీ ఎక్కువైంది. దీంతో ఎందుకు తమ బ్యాంకు ఖాతా లోని డబ్బు మాటిమాటికీ ఎంత కోత పడుతున్నదో తెలియని అగమ్యగోచర పరిస్థితుల్లో ఖాతాదారులు కొట్టుమిట్టాడుతున్నారు. పరిస్థితి ఎలా తయారయ్యిందంటే ఇంట్లో డబ్బు పెట్టుకుంటే రక్షణ సమస్య. అదే బ్యాంకులో వేసుకుంటే ఇలా తమ బ్యాంకు ఖాతా లోని డబ్బు కేంద్ర ప్రభుత్వం వారు అనుసరిస్తున్న కొన్ని అర్థం, పర్థంలేని అస్తవ్యస్థమైన విధానాలు ఖాతాదారుల పాలిట పెనుశాపంగా పరిణమిస్తున్నది. దీంతో ప్రజల పరిస్థితి ముందు నొయ్యి వెనుక గొయ్యిలా తయారయ్యింది. అంటే మనం కష్టపడి సంపాదించుకొన్న సొమ్ము దొంగల పాలు అయినట్లు ఇలా ఎస్.ఎం.ఎస్‌ల రూపంలో మన సొమ్ము స్వాహా అయిపోతుండటం మరీ విడ్డూరమైన, శోచనీయమైన విషయం. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాల మూలాన బ్యాంకులలో డబ్బులు డిపాజిట్ చేయాలంటేనే ప్రజలు ఓ విధమైన అభద్రతా భావానికి గురవుతున్నారనే మాట సత్య దూరం కాదు. ఏమైనా బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇలా ప్రజలను నానా రకాలుగా ఇబ్బంది పెట్టేలా, వారి ఆర్థిక స్థితిగతులపై దెబ్బ తీసేలా వ్యవహరించడం తగదు.

- బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాల జిల్లా.

టోఫెల్ పై స్పష్టత అవసరం

గత ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంచే ఉద్దేశంతో టోఫెల్‌ను ప్రవేశ పెట్టింది. గత ఏడాది కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఈ కోర్స్ అమలయింది. ఈ విద్యా సంవత్సరం నుండి టోఫెల్ ఒక సబ్జెక్టుగా ఉంటుందని అప్పటి విద్యా శాఖాధికారులు ప్రకటించారు. ప్రస్తుతం ప్రభుత్వం మారిన నేపథ్యంలో టోఫెల్‌పై ఒక స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంతో పాటు, వర్క్‌బుక్ కూడా విద్యార్థులకు ఉంది. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకం, వర్క్ బుక్‌తో పాటు, ఉప వాచకం కూడా వుంది. ఇటువంటి పరిస్థితులలో ఇంగ్లీష్ సిలబస్ విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయ సిబ్బందికి కూడా భారంగా మారిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టోఫెల్ ఉద్దేశం మంచిది అయినప్పటికీ, సిలబస్ పూర్తి చేయడానికి పాఠశాల పని దినాలు సరిపోవని ఉపాధ్యాయ సిబ్బంది అంటున్నారు. దీనిపై పున: సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు.

- యం.రాంప్రదీప్

ఎన్‌టిఎకి వ్యతిరేకంగా ఐక్య పోరాటం

- నేడు జంతర్ మంతర్ వద్ద ఆందోళన
- రేపు దేశవ్యాప్త బంద్
- విద్యార్థి సంఘాల వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఐక్య పోరాటానికి విద్యార్థి సంఘాలు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేడు (బుధవారం) ఆందోళన చేపట్టనున్నారు. రేపు (గురువారం) దేశవ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నారు. మంగళవారం నాడిక్కడ (ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా(పిసిఐ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎ, సిఆర్‌జెడి, సమాజ్వాది ఛత్ర సభ నాయకులు ఈ వివరాలు వెల్లడించారు. డిఎంకె విద్యార్థి విభాగం, పివిసిఎస్, పిఎస్ఎఫ్, ఎఐఎస్‌బి సంఘాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) వ్యతిరేకంగా నిరసన చేపట్టేందుకు ఉమ్మడి వేదిక ఏర్పడిందన్నారు. గడచిన నెల రోజులుగా నీట్‌కు సంబంధించిన మోసాలు, నెట్‌తోపాటు జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో యూజిసి వైఫల్యం, ఎన్‌టిఎ అసమర్థత బట్టబయలయ్యాయని పేర్కొన్నారు. ఎన్‌టిఎను రద్దు చేయాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు నిరసనలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్ దేవాంగ్ మాట్లాడుతూ దేశవ్యాప్త ఉమ్మడి ఉద్యమంలో భాగంగా విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిఎస్‌యు, ఎఐఎస్‌బి సంఘాలు రేపు (గురువారం) దేశవ్యాప్త బంద్‌కు పిలుపు ఇచ్చాయని తెలిపారు. ఈ బంద్‌కు ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎ, ప్రగతిశీల విద్యార్థి సంఘాలు మద్దతు ఇచ్చాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి మాట్లాడుతూ ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడానికి ఇండియా బ్లాక్ నేతలకు మెమోరాండం ఇస్తున్నామని అన్నారు. ఎన్‌టిఎ, ఇతర ఉమ్మడి పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని, ఎన్‌టిఎ నిషేధించాలని డిమాండ్ చేశారు. పారదర్శకత, సమర్థతతో కూడిన పరీక్ష నిర్వహణ ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎఐఎస్ఎ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసేన్‌జిత్ మాట్లాడుతూ మళ్లీ నీట్ నిర్వహించాలని, విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, యూనివర్సిటీల్లో ఆందోళన చేపడతామని అన్నారు. సమాజ్‌వాది ఛత్ర సభ జాతీయ అధ్యక్షుడు ఇమ్రాన్ మాట్లాడుతూ 2024 బ్యాచ్ మాత్రమే రీ-నీట్ కొనసాగించాలని, నీట్, పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఆర్‌జెడి నేత అక్షయ్ రంజన్ మాట్లాడుతూ నెట్, ఇతర ప్రవేశ, నియామక పరీక్షల్లో అవకతవకలకు సంబంధించిన విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, విధాన నిర్ణయదారులతో చర్చలు ప్రారంభించాలని మోడీ సర్కార్‌ను డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి ఆదర్శ ఎం.సాజి, కేంద్ర కమిటీ సభ్యురాలు ఐషీఘోష్, ఎంఎస్ఎఫ్ నేత అహ్మద్ సాజు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో అభివాదం చేస్తున్న విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు

80 స్థానాలూ మాకే వచ్చినా ఇవిఎంలను నమ్మం

- ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్

న్యూఢిల్లీ : బ్యాలెట్ తరహా పోలింగ్ ప్రక్రియమే విశ్వసనీయమైనదని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)లు ప్రజల్లో విశ్వాసం చూరగొనడం లేదని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) నేత అఖిలేశ్ యాదవ్ లోక్‌సభలో అన్నారు. తమ పార్టీకి కూడా ఇవిఎంలపై విశ్వాసం లేదన్నారు. ఒకవేళ ఉత్తరప్రదేశ్‌లో ఉన్న 80 స్థానాల్లోనూ తామే గెలుపొందినా..ఇవిఎంలను తాము విశ్వసించబోమన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో మంగళవారం ఆయన మాట్లాడారు. 'ఇవిఎంలపై గతంలోనూ నమ్మకం లేదు..ఇప్పుడు కూడా నమ్మకం లేదు. యుపిలో 80 సీట్లు గెలిచినా..ఇవిఎంలను విశ్వసించం' అని ఆయన అన్నారు. ఇవిఎంలను తొలగించే వరకు తమ పోరాటం ఆగదని అఖిలేశ్ చెప్పారు. తాజా ఎన్నికల ఫలితాలు ఇండియా ఫోరానికి బృహత్తర బాధ్యతను అప్పగించాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం.. 'ఇండియా' నైతిక విజయాన్ని అందించిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని మోడి సర్కారుకు లేదని, అందుకే పేపర్ లీకేజీలు అవుతున్నట్లు ఆయన ఆరోపించారు. కుల గణన చేపట్టకుండా న్యాయం అందించలేమన్నారు. ఎన్నికల వేళ కొందరి పట్ల ప్రవర్తనా నియమావళి విషయంలో ఎన్నికల సంఘం ఉదాసీనంగా వ్యవహరించిందని పరోక్షంగా మోడీ విద్వేష వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు.

YES BANK

నమోదిత కార్యాలయం - **యస్ బ్యాంక్ లిమిటెడ్** యస్ బ్యాంక్ హౌస్, ఆఫ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, శాంతాక్రజ్ ఈస్ట్, ముంబాయి-400055.
బ్రాంచ్ కార్యాలయం -క్రాంతి ఆర్కేడ్, డి.నెం.40/1/59, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 9949398805 ఇ-మెయిల్ : communications@yesbank.in, వెబ్‌సైట్ : www.yesbank.in.CIN:L65190MH2003PLC143249

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీత(లు)కు మరియు హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన/ఛార్జ్ చేయబడిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది, సదరు స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ **"ఎక్కడ ఎలా ఉందో అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఎక్కడైతే ఉన్నదో అదే విధంగా"** విధానం ద్వారా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాపెట్టినవారి నుంచి భవిష్య వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని కాంట్రాక్చువల్ వడ్డీ రేటుతో పాటుగా తిరిగి రాబట్టేందుకు వీలుగా ఎస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు.

1) **I.ఋణగ్రహీతలు/హామీదారులు/సెక్యూరిటీ ప్రొవైడర్స్ పేర్లు: 1.శ్రీ కిషోర్ కుమార్ మణికొండ, తండ్రి: శ్రీ వెంకటేశ్వర్లు మణికొండ (ఋణగ్రహీత), 2.శ్రీమతి సరిత రావిళ్ళ, భర్త: కిషోర్ కుమార్ మణికొండ (సహ-ఋణగ్రహీత)**
II.13(2) నోటీసు తేది.15-02-2023 ప్రకారం బకాయి: తేది:14-02-2023 నాటికి రూ.2,32,11,357/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై రెండు లక్షల పదకొండు వేల మూడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)
III.స్థిరాస్తుల యొక్క వివరములు: ఆంధ్రప్రదేశ్, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, చిలకలూరిపేట, పురుషోత్తమపట్నం, పసుమర్రు గ్రామం, సర్వే నెం.809/సి, బ్లాక్ నెం.35లో 268.77 చ॥గ॥ల విస్తీర్ణంలోని మున్సిపల్ ఇంటి నెం.35-297/1,2,3,4గా గల జి+5 భవనము అందు యావదాస్తికి **హద్దులు: ఉత్తరం:** కుంచాల లక్ష్మణరావు మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** విడదల నరసింహారావు ఆస్తి, **తూర్పు:** ఎన్‌హెచ్ రోడ్డు, పడమర: కొమ్మినేని రెసిడెన్సీ అపార్ట్‌మెంట్
IV.నిర్మాణాత్మక స్వాధీనత తేది: 20-06-2023
V.ఆస్తి తనిఖీ తేది : 18-07-2024 ఉ. గం. 11..00 నుండి 2 గం.ల వరకు
VI.బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది: 20-07-2024 సాయంత్రం 4 గం.ల వరకు
VII.ఇ-వేలం తేది & సమయం: 22-07-2024, ఉ. 11 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు ప్రతీ 5 నిమిషాల పొడిగింపుతో
రిజర్వు ధర రూ.2,61,00,000/- (అక్షరాల రెండు కోట్ల అరవై ఒక్క లక్షలు రూపాయలు మాత్రమే)
ధరావత్తు : (రిజర్వు ధరలో 10%): రూ.26,10,000/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలకు మరియు షరతుల కోసం, ఇవ్వబడిన http://10.0.49.5/about-us/media/auction-property లింక్‌ను చూడండి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా..www.yesbank.in.
టెండరు డాక్యుమెంట్లు / ఇ-బిడ్డింగ్ క్రెడిటార్ లేదా స్థిరాస్తి / సెక్యూర్డ్ ఆస్తి తనిఖీ చేయుటలో ఎలాంటి అసౌకర్యమైనా ఏర్పడినచో మరియు వివరాలకు **YES బ్యాంక్ లిమిటెడ్** వారి సంబంధిత అధికారులను సంప్రదించవలెను. **శ్రీ బాలకృష్ణ జె: 9949398805 లేదా ఇ-మెయిల్: Balakrishna.jakkula@yesbank.in** మరియు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, అధికారులు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) పాటదారునికి మద్దతుకై **శ్రీ ప్రవీణ్ కుమార్ తేవర్, మొబైల్: 97227 78828, ల్యాండ్‌లైన్ : 079-68136854/855/851/800,** ఇ-మెయిల్ : praveen.thevar@auctiontiger.net & telangana@auctiontiger.net వెబ్‌పోర్టల్: https://sarfaesi.auctiontiger.net

ఋణగ్రస్తుడు / హామీదారులకు ఇచ్చిన అమ్మకం ప్రకటన
సదరు మొత్తాలను ప్రచురణ ప్రచురించిన తేది నుండి గల 15 రోజులలోగా చెల్లించమని కోరుతూ హామీదారులకు ఇచ్చిన నోటీసుగా పైదానిని పరిగణించగలరు.

తేది : 27.06.2024, స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి

రాహుల్ విమర్శ బిజెపి, ఆర్ఎస్ఎస్‌పైనే

- హిందువులపై దాడిగా వక్రీకరిస్తున్న సంఘ్ పరివార్

న్యూఢిల్లీ : ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందూ సమాజాన్ని అవమానించారంటూ ఢిల్లీ నుండి గల్లీ వరకూ సంఘ్ పరివార్ నాయకులు విమర్శలు సంధిస్తున్నారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. అసలు రాహుల్ ఏమన్నారు? ఆయన యావత్ హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని కించపరిచారా? పదకొండ సెకన్ల పాటు కన్పించిన వీడియో క్లిప్‌లో రాహుల్ హిందీలో 'తమను తాము హిందువులుగా చెప్పుకుంటున్న వారు రోజుకు 24 గంటలూ హింస, విద్వేషం గురించే మాట్లాడుతున్నారు. అసత్యాలు చెబుతున్నారు' అని మాత్రమే అన్నారు.

నిర్మల వ్యాఖ్యలు

రాహుల్ ప్రసంగ వీడియోను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ షేర్ చేశారు. దానికి ఆమె రాసిన వ్యాఖ్య ఇలా ఉంది...'తనను తాను హిందువుగా పిలుచుకునే ప్రతి వ్యక్తినీ రాహుల్ హింసావాదిగా చిత్రించారు. ఇది హిందువుల పట్ల ఇండియా కూటమికి ఉన్న ద్వేషభావాన్ని, ధిక్కారాన్ని చూపుతోంది. ఇండియా కూటమిలోని ఆయన భాగస్వాములు కూడా హిందూ ద్వేషాన్ని నింపుకున్నారు. తమది ప్రేమ దుకాణమని చెప్పుకోవడంలో వారి కపటత్వం బయటపడింది'.

అధికారిక ఛానల్‌లో ప్రసంగం

ఈ వివాదం వెనుక అసలు వాస్తవమేమిటో పరిశీలించాల్సిన అవసరం ఉంది. రాహుల్ తన ప్రకటనలో ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు. రాహుల్ పూర్తి ప్రసంగ పాఠాన్ని సంసద్ టీవీ అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేశారు. 'రాహుల్ గాంధీ వ్యాఖ్యలు : 18వ లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ' అనే శీర్షిక కింద రాహుల్ ప్రసంగం ఉంది.

రాహుల్ ఏమన్నారు?

గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ఓ పథకం ప్రకారం రాజ్యాంగంపై దాడి చేస్తోందని రాహుల్ తన ప్రసంగంలో విమర్శించారు. ఆ తర్వాత ఆయన శివుని చిత్రపటం గురించి మాట్లాడారు. భయాన్ని ఎలా జయించాలో, అహింసను ఎలా ఆచరించాలో తాను, ఇతర ప్రతిపక్ష నేతలు శివుడి నుండి నేర్చుకున్నామని తెలిపారు. అనంతరం ఆయన 'అభయముద్ర' గురించి మాట్లాడారు. ఇతరులను భయపెట్టవద్దని, వారిలో నెలకొన్న భయాన్ని పారద్రోలాలని, అహింసావాదులుగా మారేందుకు ఇతరులకు సాయపడాలని చెప్పారు. అన్ని మతాలు ధైర్యాన్ని గురించి చెబుతాయని అన్నారు. భయాన్ని వీడి అభయముద్రను ముందుకు తీసికెళ్లాలని ఇస్లాం, సిక్కిజం, క్రైస్తవం, జైనిజం ఉద్బోధించాయని వివరించారు. 'ఇతరులను చూసి భయపడవద్దని, ఇతరులను భయపెట్టవద్దని శివుడు చెప్పాడు. ఆయన అభయముద్రను చూపాడు. అహింసను గురించి మాట్లాడి తన త్రిశూలాన్ని నేలపై గుచ్చాడు. తమను తాము హిందువులుగా చెప్పుకుంటున్న వారు రోజులో 24 గంటలూ హింస, ద్వేషం గురించి మాట్లాడుతున్నారు. అబద్ధాలు చెబుతున్నారు. మీరు హిందువులు కారు. సత్యం వైపు నిలవాలని, దాని నుండి వెనక్కి మళ్లరాదని హిందూయిజం చెబుతోంది. నిజాన్ని చూసి భయపడవద్దని, అహింసే మన చిహ్నమని కూడా చెబుతోంది' అని రాహుల్ తన ప్రసంగంలో చెప్పారు.

మోడీ హితవు

అయితే రాహుల్ ప్రసంగాన్ని ప్రధాని మోడీ తప్పుపట్టారు. ఆయన యావత్ సమాజాన్ని లక్ష్యంగా చేసుకోకూడదని హితవు పలికారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, యావత్ హిందూ సమాజాన్ని హింసావాదులుగా చిత్రించడం చాలా తీవ్రమైన విషయమని చెప్పారు.

నీట్‌పై లోక్‌సభలో చర్చించాలి

- ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నీట్ అంశంపై లోక్‌సభలో బుధవారం చర్చించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రధాని మోడీకి లేఖ రాశారు. 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల ప్రయోజనాల దృష్ట్యా నిర్మాణాత్మకంగా వ్యవరించడం తమ లక్ష్యమని లేఖలో పేర్కొన్నారు. ఈ చర్చకు ప్రధాని నాయకత్వం వహించడం సముచితమన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో జూన్ 28న ఈ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు కోరగా, తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై మరోసారి చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయగా..అందుకు లోక్‌సభ స్పీకర్ ప్రతిపక్షాలకు హామీ ఇచ్చారని రాహుల్ తన లేఖలో గుర్తు చేశారు. లక్షల కుటుంబాలు తమ పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం ఎన్నో త్యాగాలు చేశారని, వారి త్యాగాలు వృధా కారాదని తెలిపారు. నీట్ పేపర్ లీక్ అనేది ఎంతో మంది అభ్యర్థుల చిరకాల స్వప్నాలను ఛిద్రం చేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ధైర్యంగా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాల్సివుందన్నారు. ఏడేళ్లలో 70పైగా పేపర్లు లీక్ అయ్యాయని, దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని లేఖలో పేర్కొన్నారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015, మరియు దీని బ్రాంచులో ఒకటైన: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520008, www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 — **స్వాధీనతా ప్రకటన** — **(స్థిరాస్తి కొరకు)**

ఏదైతే, క్రింది సంతకందారుడు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరుతూరుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(ల)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సెక్యూర్డు అసెట్స్ విమోచానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి దిగువ పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు/లాన్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	1) శ్రీ చిన్న వెంకటయ్య కత్తి (మరణించిచారు) .....రుణగ్రహీత 2) శ్రీమతి సౌమ్య కత్తి, భర్త లేట్ చిన్న వెంకటయ్య..... సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం:12-60, విజయ టాకీస్ దగ్గర, నందిగామ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521185. LAN NO. AP/VWD/IBPT/A000000060	16.02.2024 & రూ.11,95,578/- (రూపాయలు పదకొండులక్షల తొంబైఐదువేల ఐదువందల డెబ్బైఎనిమిది మాత్రమే), 22.12.2024 నుండి వడ్డీతోపాటుగా	29.06.2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): శ్రీ షెడ్యూల్-ఏ: కృష్ణ (ప్రస్తుతం ఎన్‌టిఆర్) జిల్లా, నందిగామ ఉప-జిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం, ఆర్ఎస్ నెం.834/3లోని ఎక 0.04 సెంట్లు 003 లింక్‌లు లేదా 193.75చ.గ.ల సైటు. విస్తీర్ణంలో 18.43చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలంరోడ్డు విస్తరణ కోసంవదిలిన స్థలం మరియు మిగిలిన విస్తీర్ణం175.32చ.గ.లు లేదా 146.58చ.మీ.ల సైటు "ట్రెండ్‌సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్‌తో (డోర్ నెం.8-82/1 దగ్గర) సరిహద్దులు: తూర్పు: ట్రెండ్ సెట్ టవర్స్-ఎ బ్లాక్, దక్షిణం: బత్తిన కిషోర్‌కు చెందిన సైటు, పడమర: ట్రెండ్ సెట్ టవర్స్-సి బ్లాక్, ఉత్తరం: 15 అ.ల వెడల్పు ఉమ్మడి దారి. ఈ సరిహద్దుల పరిధిలో 175.32 చ.గ.లు లేదా 146.58చ.మీ.ల ట్రెండ్‌సెట్ టవర్స్ అపార్ట్‌మెంట్ సైట్. షెడ్యూల్-బి: ట్రెండ్‌సెట్ టవర్స్ అపార్ట్‌మెంట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ బి-బ్లాక్‌లోని నెం.జి2గల ఒకఫ్లాట్‌తోపాటుగా 175.32చ.గ.లకుగాలకు 17 చ.గ.లు లేదా 14.21చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 592.చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 258చ.గ.ల విస్తీర్ణపు ఉమ్మడి ఏరియా మరియు 60చ.అ.ల విస్తీర్ణపు స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఒకకార్ పార్కింగ్ ఏరియాతో మరియు అన్నిఅనుబంధాలు సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.		
2.	1) శ్రీ రాజా పొల్లా, తండ్రి లక్ష్మీ నారాయణ, ...రుణగ్రహీత 2) శ్రీమతి సైదమ్మ పొల్లా .....సహ-రుణగ్రహీత నివాసం: డోర్ నెం.30-172, చెరువు బజార్, నందిగామ గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521185. LAN NO. AP/VWD/IBPT/A000000071	03.07.2024 & రూ.23,10,943/- (రూపాయలు ఇరవైమూడు లక్షల పదివేల తొమ్మిది వందల నలభైమూడు మాత్రమే), 16.02.2024 నుండి వడ్డీతోపాటుగా	29.06.2024
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): కృష్ణ (ప్రస్తుతం ఎన్‌టిఆర్) జిల్లా, నందిగామ ఉప-జిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం, ఆర్ఎస్ నెం.834/3లోని ఎక0.04 సెంట్లు 003 లింక్‌లు లేదా 193.75చ.గ.ల సైటు, విస్తీర్ణంలో 18.43చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలంరోడ్డు విస్తరణ కోసంవదిలిన స్థలం మరియు మిగిలిన విస్తీర్ణం 177.507చ.గ.లు లేదా 148.41చ.మీ.ల సైటు "ట్రెండ్‌సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్‌తో (డోర్ నెం.8-82/1 దగ్గర) సరిహద్దులు: తూర్పు: ట్రెండ్ సెట్ టవర్స్-మొ బ్లాక్, దక్షిణం: బత్తిన కిషోర్‌కు చెందిన సైటు, పడమర: ట్రెండ్ సెట్ టవర్స్-డి బ్లాక్, ఉత్తరం:15 అ.ల వెడల్పు ఉమ్మడిదారి. ఈ సరిహద్దుల పరిధిలో 177.507చ.గ.లు లేదా 148.41 చ.మీ.ల ట్రెండ్‌సెట్ టవర్స్ అపార్ట్‌మెంట్ సైట్. షెడ్యూల్-బి: ట్రెండ్‌సెట్ టవర్స్ అపార్ట్‌మెంట్ యొక్క రెంవ అంతస్తు "సి"-బ్లాక్‌లోని నెం.201 కలిగిన ఒకఫ్లాట్‌తోపాటుగా 177.507 చ.గ.లకుగాలకు 17చ.గ.లు లేదా 14.21చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 592.చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 258చ.గ.ల విస్తీర్ణపు ఉమ్మడి ఏరియా మరియు 60చ.అ.ల విస్తీర్ణపు స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఒకకార్ పార్కింగ్ ఏరియాతో మరియు అన్ని అనుబంధాలు సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లు & ఉమ్మడి కారిడార్.		

తేది: 02-07-2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిపేర్లకు గ్యారంటీ ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులు నిర్మాణ స్థితిగతులు, దెబ్బతిన్న ప్రాంతం, కాఫర్‌డ్యామ్‌ల వివరాలు, స్పిల్‌వే నిర్మాణ జరిగిన సమయం, గ్యాపొచ్చిన వివరాలనూ వెల్లడించారు. అనంతరం సిడబ్ల్యుసి ప్రతినిధులు 2020, 2022లో వరదలు వచ్చిన సమయంలో జరిగిన పరిణామాలను వివరించారు. ఇందులో కాఫర్‌డ్యామ్ గ్యాప్‌లలో నుండి తీవ్ర ఒత్తిడితో నీరు ప్రవహించడం దానికి ఎదురుగా డయాఫ్రం వాల్ ముందు 50 అడుగుల లోతులో గుంతలు పడటం వంటి విషయాలను తెలిపారు. అనంతరం సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ ప్రతినిధులు ఇచ్చిన నివేదికలో ఇసిఆర్ఎఫ్ గ్యాప్-2లో 12 మీటర్ల అడుగుభాగంలో బంకమట్టిని గుర్తించినట్లు తెలిపారు. కొత్తగా డయాఫ్రం వాల్ నిర్మించాలంటే ఇప్పుడు ఆ మట్టే కొంత ప్రతికూలంగా మారనుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం.బంకమట్టి డయాఫ్రం వాల్ మెయిన్‌కోర్సులో ఉందని, గతంలో వేసిన డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇది ఇబ్బంది కాదని, కొత్తగా నిర్మించాలంటే మాత్రం సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని చెప్పినట్లు సమాచారం. కెల్లర్ సంస్థ ప్రతినిధులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బంకమట్టి ఉండటం వల్ల కొత్తగా నిర్మించబోయే వాటి నాణ్యతపై స్పష్టత రావడం లేదని వివరించినట్లు తెలిసింది.

రిపేర్లకు గ్యారంటీ ఇవ్వలేం...

వ్యాప్కోస్ ప్రతినిధులు నీటి ఒత్తిడి తీవ్రతపై రూపొందించిన అంశాలను నిపుణులకు అందజేశారు. నీటి సామర్థ్యం, ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండే ప్రాంతం దానివల్ల ఏర్పడే ఒత్తిడిని ప్రస్తుతం ఉన్న నిర్మాణాలు ఎంత మేరకు తట్టుకుంటాయనే వివరాలతో నివేదికను సమర్పించారు. ప్రస్తుతం రిపేర్లు, జాయింట్ల పద్ధతిలో నిర్మాణాలు చేపడితే భవిష్యత్‌లో ప్రాజెక్టుపై పడే ఒత్తిడిపై స్పష్టమైన వివరాలు ఇవ్వలేమని చెప్పినట్లు తెలిసింది. బావర్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డయాఫ్రం వాల్ నిర్మాణం దెబ్బతిన్న ప్రాంతంలో రింగ్‌బండ్ కట్టొచ్చని, అది నీటి ఒత్తిడిని ఎంతవరకు తట్టుకుంటుందనే అంశంపై స్పష్టమైన గ్యారంటీ ఇవ్వలేమని పేర్కొన్నారు. మొత్తంగా కొత్త డయాఫ్రం వాల్‌ను నిర్మించడమే మార్గమనీ సూచించారు. దీనికి గ్యారంటీ ఉంటుందా ? ఎంత కాలంలో నిర్మించవచ్చో చెప్పాలని నిపుణులు ప్రశ్నించగా కొత్తగోడకు గ్యారంటీ ఇవ్వవచ్చని, అయితే నాలుగేళ్లా, ఐదేళ్లా అనేది చెప్పలేమని అన్నట్లు సమాచార, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇండియన్ కరెన్సీలో రూ.950 కోట్ల వరకూ అవ్వొచ్చనీ చెప్పినట్లు తెలిసింది. దీనిపై పూర్తి నివేదిక ఇస్తే ప్రభుత్వానికి సమర్పిస్తామని చెప్పగా రింగ్‌బండ్, కొత్తవాల్ నిర్మాణానికి సంబంధించిన నివేదికలనూ సమర్పించారు. కెల్లర్ ప్రతినిధులు కూడా వారు రూపొందించిన అంశాలనూ నిపుణులకు వివరించారు. చివరిగా మేఘా కంపెనీ ప్రతినిధుల అభిప్రాయాన్ని తీసుకున్నారు. కొత్త డయాఫ్రంవాల్‌ను నిర్మించడం ద్వారా కొంత వరకూ గ్యారంటీ ఇవ్వవచ్చని, మిగిలిన అంశాలపై స్పష్టత ఇవ్వలేమని వారు పేర్కొన్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో అమెరికాకు చెందిన నిపుణులు డేవిడ్‌పాల్, జియన్ ఫ్రాంకో డిసీకో, కెనడాకు చెందిన రిచర్డ్ డోనేల్లీ, హిన్షబర్గర్లు పోలవరం ప్రాజెక్టు సిఇ నరసింహమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ నిపుణులతోపాటు సిడబ్ల్యుసి డిప్యూటీ డైరెక్టర్ అశ్విన్‌కుమార్, ప్రాజెక్టు గౌరవ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నారాయణరెడ్డి, ప్రాజెక్టు ఇఇ మల్లికార్జునరావు, బావర్, కెల్లర్, ఆఫ్రే, హైదరాబాద్ ఐఐటి నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గిరిజనులంటే అంత అలుసా?

- 200 మంది ప్రాణాలు పోయినా పట్టదా?
- రాష్ట్రపతి ప్రసంగంలో మణిపూర్‌కు చోటివ్వరా?
- మోడీ సర్కార్‌ను నిలదీసిన బిమోల్ అకోయిజమ్

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కార్‌కు గిరిజనులంటే అంత అలుసు ఎందుకని మణిపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ఎ బిమోల్ అకోయిజమ్ నిలదీశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో సోమవారం అర్ధరాత్రి ఆయన ప్రసంగించారు. చివరలో ప్రాధాన్యత లేనిరీతిలో మాట్లాడేందుకు సమయం కేటాయించడంపైనా ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏడాదిగా సాగుతున్న హింసాకాండలో 200 మంది పైగా ప్రాణాలు కోల్పోయి..ఇప్పటికీ 60 వేల మంది సహాయక శిబిరాల్లో తలుదాచుకున్నా...అనేక వేల మంది ప్రాణభయంతో గ్రామాలు వదిలేసినా ఏమాత్రం పట్టించుకోరా? అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగంలో కనీసం ఒక్కమాటైనా చోటు కల్పించలేరా అని విస్మయం వ్యక్తం చేశారు. మణిపూర్‌లో ఇంకా పరిస్థితి అదుపులోకి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌పై మోడీ ప్రభుత్వం అలవిమాలిన మౌనాన్ని దాల్చుతోందని, ఇప్పటికైనా నోరు విప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 200 ప్రాణాలు కోల్పోయినా..దౌర్భగ్య పరిస్థితులలతో కూడిన సహాయక కేంద్రాల్లో ఇప్పటికీ 60 వేలకు పైగా ప్రజలు మగ్గుతున్నా..మాట మాట్లాడేందుకు మనస్కరించడం లేదా అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు.

కాంగ్రెస్ సభ్యులతో సహా సభలో ఎవ్వరూ లేని సుమారు అర్ధరాత్రి సమయంలో తనకు టైమ్ స్లాట్ కేటాయించడంపై తనను ఆశ్చర్యపరిచిందని అకోయిజమ్ చెప్పారు. రాష్ట్రంలో గిరిజనులంతా కేంద్ర ప్రభుత్వ బలగాల నిఘాలో బిక్కుబిక్కుమంటూ బతుకెళ్లదీస్తున్నారని తెలిపారు. మణిపూర్‌పై మోడీ మౌనంగా ఉండటం, రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం పరాయికరణ భావనను ప్రేరేపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జెఎన్‌యు ప్రొఫెసర్ అయిన అకోయిజమ్ తాజా లోక్‌సభ ఎన్నికలతోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. కేంద్ర సహాయక మంత్రి బసంత్ సింగ్‌పై విజయంతో ఎంపిగా ఎన్నికయ్యారు.

లోక్‌సభ నిరవధికంగా వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని నరేంద్ర మోడీ బదులిచ్చిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. గత జూన్ 24న ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు వాడివేడిగా సాగాయి. ఈ సమావేశాల్లో నీట్ వివాదం, మణిపూర్ ఘర్షణలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. మోడీ సర్కార్ లక్ష్యంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలతో విరుచుకుపడ్డారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభించగా, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తొలి సమాధానం ఇచ్చారు. వివిధ పార్టీలకు చెందిన 68 మంది సభ్యులు మాట్లాడారు. 18 గంటల పాటు తీర్మానంపై చర్చ జరిగింది. మొత్తం సభ ఏడు రోజుల పాటు జరగగా, 34 గంటల పాటు జరిగింది. 103 శాతం ఉత్పదకత నమోదు అయినట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు.

బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ వ్యాఖ్యల తొలగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

హిందువులమని చెప్పుకుంటూ వారి భావనలకు విరుద్ధమైనరీతిలో బిజెపి, ఆర్ఎస్ఎస్ నిత్యం హింసకు తెగబడుతున్నాయని, అబద్ధాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయంటూ లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను రికార్డుల్లోంచి తొలగించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ నెల 1న రాహుల్ బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజలను ఏ విధంగా తప్పుదారి పట్టిస్తున్నాయో ఎండగట్టారు.

అగ్నివీర్ పథకం ద్వారా సైనికులను అవమానిస్తున్న తీరును, మైనార్టీలపై జరుగుతున్న దాడులను, నీట్ పరీక్షల్లో అక్రమాలను రాహుల్ చాలా సమర్థవంతగా ప్రస్తావించారు. దేశమంతటా వీటిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో రికార్డుల నుంచి ఈ భాగాలను తొలగించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. రాహుల్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ఓం బిర్లాకు బిజెపి ఫిర్యాదు చేయడంపై ఆయన చర్యలకు ఉపక్రమించడం గమనార్హం.

రాహుల్ విస్మయం

తన ప్రసంగంలోని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడంపై రాహుల్ గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. తన ప్రసంగంలోని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన తీరు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లేఖలో రాహుల్ పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking — సిండికేట్ Syndicate
పటమట బ్రాంచ్, విజయవాడ (0892) పటమట, విజయవాడ ఎన్‌టిఆర్, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0866-2476327, 8331015681

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్, విజయవాడ పటమట** బ్రాంచ్ వారికి **ఋణగ్రహీత(లు): శ్రీ దోనె బ్యూలా, తండ్రి: దోనె ఇస్సాకు మరియు శ్రీ దోనె ఇస్సాకు, తండ్రి: దోనె** అబ్రహాం వారు తేది. 01.07.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 57,75,171.05/- (అక్షరాల యాభై ఏడు లక్షల డబ్బై ఐదు వేల నూట డబ్బై ఒక్క రూపాయలు మరియు ఐదు పైసలు)** + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు **కెనరా బ్యాంక్, పటమట బ్రాంచ్, విజయవాడ** అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన **స్థిరాస్తిని తేది 24.07.2024** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24-07-2024, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, పటమట బ్రాంచ్ వారి అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0000892 వారికి తేది: 22.07.2024, సా॥ 5.00 గం. లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా (ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా), గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 125/1B, 134/1, 134/2, ప్లాట్ నెం. 34 లోని మొత్తం 302.22 చ॥గ॥ లేదా 252.69 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 34 చ॥గ॥ లేదా 28.428 చ॥మీ॥ విస్తీర్ణం భూమి. **హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.35 –68.0 అ॥, దక్షిణం: 33.0 అ॥ వెడల్పు రోడ్డు – 40.0 అ॥, పడమర: ప్లాట్ నెం.33 – 68.0 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం.27 – 40.0 అ॥.
పైన తెలిపిన స్థలంలో నిర్మించిన "**శ్రీ రామ రెసిడెన్సీ**" అపార్ట్‌మెంట్, నాల్గవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1280 చ॥అ॥ గల **ఫ్లాట్ నెం. FOF-1** అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్.

రిజర్వు ధర: రూ.41,10,000/- — **ధరావత్తు సొమ్ము: రూ. 4,11,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, పటమట బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2476327, సెల్: 8331015681
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 02.07.2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBFC
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు : యూనిట్ నెం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చాకల విలేజ్, అంధేరి -కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి- 400059.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే క్రింది సంకతందారులు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాల ద్వారా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది.
రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు/ సహరుణగ్రహీతలకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తేదీలపై సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.
ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు మరియు లావాదేవీలు జరపదలచిన **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జ్‌కు లోబడి ఉంటాయని తెలియజేయనైనది.

రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & డిమాండ్ నోటీసు తేదీ	ఆస్తి/(ల) యొక్క వివరణ & స్వాధీనతా తేది	స్వాధీనతా నోటీసులో పేర్కొన్న బకాయిఉన్న మొత్తం
1) శ్రీ గాయత్రీ ఫోటో స్టూడియో, నెం.1 చిరునామా: డోర్ నెం.54-20-12ఇ, గురునానక్ నగర్ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008, 2) మాదంశెట్టి నాగ దుర్గరావు, 3) మాదంశెట్టి సరోజ, నెం.2 & 3 వారి చిరునామా: డోర్ నెం.15-104, సనత్ నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007 . డిమాండ్ నోటీసు తేదీ: 16 ఆగస్టు 2023 Loan No. '4021060000015705 (PR00621359) & 'ME15037 (PR00625306), 'ME30495 (PR00825577) & "ME30495RE (PR00923984)	ప్రస్తుతం డోర్ నెం.15-104, కానూరు, పెనమలూరు మండలం, విజయవాడ, పటమటసబ్-రిజిస్ట్రార్ కార్యాలయంఅధికార పరిధి, కృష్ణా జిల్లా లోగల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఆర్‌సిసి బిల్డింగ్ కలిగియున్న ఆర్.ఎస్.నెం.218/4 లోని కానూరు గ్రామ పంచాయతీలోని బిల్డింగ్‌తోపాటుగా సైట్ యొక్క 79.23చ.గ.లు లేదా 66.24చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఐటం-1: తూర్పు:** నాగిశెట్టి జ్యోతి ఆస్తి మరియు 2వ ఐటంలోని భాగం-అ.లు5.0, **పడమర:** ఇతరుల ఆస్తి అ.లు 25.0, **ఉత్తరం:** హరికృష్ణ ఆస్తి అ.లు 28.6, **దక్షిణం:** యూసుఫ్ ఆస్తి అ.లు 28.6., **ఐటం-2:** 3.0చ.అ.ల వెడల్పు మార్గం సరిహద్దులుగా: **తూర్పు:** 24.0అ.ల వెడల్పు పంచాయతీ రోడ్డు అ.లు 3.0, **పడమర:** 1వ ఐటం ఆస్తి అ.లు 3.0, **ఉత్తరం:** హరికృష్ణ అ.లు 28.6, **దక్షిణం:** నాగిశెట్టి జ్యోతి అ.లు28.6. పై నాలుగు సరిహద్దుల్లో 9.5చ.గ.ల లేదా 7.94 చ.మీ.ల స్థలం. పై పేర్కొన్న 2 ఐటంల మొత్తం 88.73 చ.గ.లు లేదా 74.18 చ.మీ.ల సైట్ యొక్క మరియు 1వ ఐటం యొక్క గ్రౌండ్, మొదటి &రెండవ అంతస్తులుఆర్‌సిసి బిల్డింగ్‌లో అన్నిసౌలభ్య హక్కులతో ఉంటుంది. ఈ పత్రం ఆస్తి చట్టంలోని సెక్షన్ 58ఎఫ్ ట్రాన్స్‌ఫర్ యొక్క చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ఉంటుంది. **స్వాధీనతా తేదీ: 28 జూన్, 2024**	12 ఆగస్టు, 2023 నాటికి రూ.37,61,260/- (రూపాయలు ముప్పైఏడు లక్షల అరవైఒకవేల రెండువందల అరవై మాత్రమే)
1) శ్రీ లక్ష్మీ గాయత్రి ట్రేడర్స్, చిరునామా: డోర్ నెం.2-150, మెయిన్ రోడ్, తేలప్రోలు, గన్నవరం, ఆంధ్రప్రదేశ్-521109. 2) గుంటక నాగ లక్ష్మణ రెడ్డి, 3) గుంటక జయ శ్రీ, 4) గుంటక ఈశ్వర రెడ్డి, చిరునామా: డోర్ నెం.3-50, గాయత్రి ఆలయవీధి, తేలప్రోలు, ఉంగుటూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521109. డిమాండ్ నోటీసు తేదీ: 27 మార్చి 2023 Loan No. 8561 (PR00594835) & 10095 (PR00608706), 4021060000033500 (PR00736423) & 4021060000033500RE (PR00949371)	తేలప్రోలు గ్రామం, ఉంగుటూరు మండలం, గన్నవరం సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికార పరిధి, కృష్ణా జిల్లాలోని సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం.1292/2 తర్వాత ఆర్.ఎస్.నెం.1292లోని సైటు యొక్క 605చ.గ.లు లేదా 505.852చ.మీ.ల విస్తీర్ణంగల ఆస్తి మొత్తం భాగం మరియు ఆస్తి కింది విధంగా **సరిహద్దులు: తూర్పు:** కుర్ర పాండుకు చెందిన ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** కోలపల్లి వెంకటేశ్వర రావుకు చెందిన ఆస్తి. **స్వాధీనతా తేదీ: 28 జూన్, 2024**	23 మార్చ్, 2023 నాటికి రూ.31,18,797/- (రూపాయలు ముప్పైఒకలక్షల పద్దెనిమిది వేల ఏడువందల తొంబైఏడు మాత్రమే)

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

ప్రదేశం : క్రిష్ణా జిల్లా, తేదీ: 03-07-2024 — సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

రాకెట్ ప్రయోగం

ఒకరోజు ఎనిమిదవ తరగతి చదువుతున్న కల్పన, అమ్మమ్మ ఇందిరతో కలసి పక్క ఊరిలోని తిరునాళ్లకెళ్లింది. 'కల్పనా, చాలా జనం వున్నారు. తప్పిపోతే వెతకడం కష్టం. సెల్ ఫోన్ ఇంట్లోనే పెట్టి వచ్చాను. చేయి గట్టిగా పట్టుకో' అంది ఇందిరమ్మ. 'అమ్మమ్మా, నేను తప్పిపోయినా భయపడొద్దు. వెంటనే రాకెట్ పంపుతాను. ఒకదాని తరువాత ఒకటి రాకెట్ పంపుతూనే వుంటాను. ఆ రాకెట్ చూసావంటే అందులోని శాటిలైట్ ద్వారా నేనెక్కడున్నానో తెలిసిపోతుంది' అంది కల్పన.

'నీ తెలివి తెల్లారినట్టే వుంది. గట్టిగా పట్టుకో' అంది అమ్మమ్మ. అయినా ఒక చోట బొమ్మ కొంటున్న సమయాన అమ్మమ్మ చేయి వదిలించుకుని, తోపులాటలో కల్పన కొంచెం దూరం ముందుకు వెళ్లిపోయింది. ఇందిరమ్మ భయంతో అటూ ఇటూ వెతక సాగింది. కొంత సమయం గడిచింది. ఏం చెయ్యాలో అర్థం కాక కాసేపు కళ్ళు మూసుకొని ఆలోచించింది. కల్పన చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి అక్కడ అంగడి ముందున్న ఒక బల్ల ఎక్కి నిలబడి చూసింది.

గాలిలో ఒక కాగితం రాకెట్ వెళ్లడం గమనించింది. కొంతసేపటికి మరొక పేపర్ రాకెట్ వెళ్లడం గమనించగానే అమ్మమ్మ ఎంతో సంతోషించింది. మెల్లగా రాకెట్ వెళ్లిన వైపు వెళ్ళింది .అక్కడ కల్పన కింద పడిన చిత్తు కాగితంతో రాకెట్ చేసి అమ్మమ్మకి తానున్న స్థలం తెలపడానికి పైకి విసురుతూ ఉంది. అమ్మమ్మ దగ్గరకు రాగానే 'అమ్మమ్మా, రాకెట్టులో ఉన్న శాటిలైట్ ద్వారా నేనెక్కడున్నానో గుర్తుపట్టావా' అని 'నవ్వుతూ అంది కల్పన. గాలిలో రాకెట్ చూడగానే నువ్వు పంపిన రాకెట్ అనే ఊహించాను. నీ రాకెట్ ప్రయోగం బాగానే వుంది. నువ్వు తప్పకుండా సైంటిస్ట్ అవుతావు కల్పనా' అంటూ ప్రేమతో కల్పన తల నిమిరింది ఇందిరమ్మ.

- ఓట్ర ప్రకాష్ రావు
097874 46026.

నీడను కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మలో కొన్ని పండ్లు, వాటి నీడలు పక్కనే ఇచ్చాం. ఏ పండుకి, ఏ నీడో కాస్త చూసి చెప్పరూ!



నేను గీసిన బొమ్మ

ఎస్. బృంద, 8వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వ్యవస్థలూ.. నిర్మాణాలు కూలిపోతున్నాయి

- అవినీతిని దాచిపెడుతున్న మోడీ సర్కార్
- అయోధ్యలోనూ అక్రమాలే
- సిపిఎం రాజ్యసభ ఎంపి వి.శివదాసన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్థిక అవినీతిని బిజెపి దాచిపెడుతోందని సిపిఎం రాజ్యసభ ఎంపి వి శివదాసన్ విమర్శించారు. దేశంలో ఒకవైపు మోడీ సర్కార్ వినాశకర చర్యలతో రాజ్యాంగ వ్యవస్థలు ఒక్కటొక్కటిగా కూలిపోతుండగా..మరోవైపు బిజెపి అవినీతి, అక్రమాల ఫలితంగా మౌలిక సదుపాయాల నిర్మాణాలు కూలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర నిర్మాణంలోనూ లోపాలు వెలుగుచూస్తున్నాయని తెలిపారు. రామమందిరం పైకప్పు లీక్ అవుతుందని స్వయంగా పూజారి వెల్లడించారని, రూ.1800 కోట్ల భారీ మొత్తంతో నిర్మించిన ఆలయం పరిస్థితే ఇలా వుంటే దేశంలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నారు. రామ మందిరాన్ని నరేంద్ర మోడీయే ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రూ.845 కోట్లతో నిర్మించిన రామ్ పాత్ పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయిందన్నారు. దీనిని కూడా మోడీయే ప్రారంభించారని గుర్తు చేశారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సిపిఎం తరపున వి శివదాసన్ మాట్లాడారు. ఢిల్లీ, రాజ్‌కోట్, జబల్‌పూర్ విమానాశ్రయాల్లో టెర్మినల్స్ కూలిపోయాయని, అటల్ అంటే ధృఢమైనదని అర్థమని.. కానీ ముంబయి అటల్ సేతుకు సైతం బిజెపి అవినీతితో పగుళ్లు వచ్చాయని తెలిపారు. దీనికోసం ఏకంగా రూ.17,480 కోట్ల ప్రజాధనం ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఒక్క బీహార్‌లోనే 20 రోజుల్లో ఆరు వంతెనలు కూలిపోయాయని తెలిపారు. విద్యారంగంలో కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని విమర్శించారు. అందుకే 'కెజి టు పిజి' నిర్వహణకు ఎన్‌టిఎ అనే ఏజెన్సీని ప్రారంభించారని శివదాసన్ చెప్పారు.

ఇంజనీర్ రషీద్‌కు 2 గంటల పెరోల్ మంజూరు

న్యూఢిల్లీ : ఈ నెల 5న ఎంపిగా ప్రమాణస్వీకారం చేసేందుకు స్వతంత్ర ఎంపి అబ్దుల్ రషీద్ షేక్ (ఇంజనీర్ రషీద్)కు ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు రెండు గంటల పాటు కస్టడీ పెరోల్‌ను మంజూరు చేసింది. అదనపు సెషన్స్ జడ్జి చందర్ జీత్ సింగ్ మంగళవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అయితే పూర్తి స్థాయి ఉత్తర్వులను ఇంకా వెల్లడించలేదు. ఇంజనీర్ రషీద్ ఎంపిగా ప్రమాణస్వీకారం చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ సోమవారం కోర్టు ముందు అంగీకరించిన సంగతి తెలిసిందే.

మానవ అక్రమ రవాణా కేసులో బిజెపి కార్యకర్త అరెస్టు

కొల్‌కతా : మానవ అక్రమ రవాణా కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిజెపి యువజన విభాగం కార్యకర్త బిక్రమ్ రాయ్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ గుర్తింపు పత్రాలతో బంగ్లాదేశీయులు అక్రమంగా దేశంలోకి ప్రవేశించేందుకు బిక్రమ్ రాయ్ సహాయం చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగాణాలోని బాగ్దాలో నివాసంలో బిక్రమ్ రాయ్‌ను స్థానిక పోలీసులు సహాయంతో లక్నో యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ (ఎటిఎస్) అరెస్టు చేసింది. 'భారత్‌లోకి అక్రమంగా అనేకసార్లు ప్రవేశించిన బంగ్లాదేశ్ జాతీయుడితో బిక్రమ్ రాయ్ ఫోన్‌లో సంభాషించడాన్ని ఉత్తరప్రదేశ్ పోలీసులు ట్రాక్ చేశారు. తరువాత అరెస్టు చేశారు' అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఐపిసి సెక్షన్లు 419, 420, 467, 471, 120బి కింద ఫోర్జరీ, మానవ అక్రమ రవాణా, నేరపూరిత కుట్ర వంటి అభియోగాలను బిక్రమ్ రాయ్‌పై నమోదు చేశారు. బొంగావ్ కోర్టులో హాజరు పర్చిన లక్నో పోలీసులు ట్రాన్సిట్ రిమాండ్‌పై కస్టడీలోకి తీసుకున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం బాగ్దా బ్లాక్‌లో బిజెపి యువ మోర్చా కార్యదర్శిగా పని చేస్తున్నాడు. కాగా, ఇటీవల అగర్తల రైల్వేస్టేషన్‌లో అక్రమంగా భారత్‌లో ప్రవేశించిన 11 మంది బంగ్లాదేశీయుల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులో కొనసాగుతున్న అక్రమ వలస సమస్యను మరోసారి బహిర్గతం చేసింది.

అప్పుల ఊబిలో రైతులు

- లోక్‌సభలో సిపిఎం ఎంపి కె రాధాకృష్ణన్ ఆవేదన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని లోక్‌సభలో సిపిఎం ఎంపి కె రాధాకృష్ణన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మంగళవారం పాల్గొన్న రాధాకృష్ణన్ మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం భారీ స్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించిందన్న వాదనలు నిరాధారమన్నారు. త్వరలో ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందని రాష్ట్రపతి ప్రసంగంలో పేర్కొన్నారని..కానీ ప్రపంచ ఆకలి సూచిలో మనదేశం 111వ స్థానంలో ఉందని చెప్పారు. సంతోష సూచిలో 126వ స్థానంలో ఉన్నామని, బ్రిటిష్ పాలన తరువాత అసమానతలు పెరిగాయని అన్నారు. ప్రజల జీవన నాణ్యతను కేవలం ఆర్థికాభివృద్ధితో కొలవలేమని, ప్రభుత్వం బడా కార్పోరేట్‌లకు మొగ్గుచూపుతుండగా, బల హీనవర్గాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. దేశ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్య వాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో కూడా కుల,మత విభజనలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఎంతో చేసిందని రాష్ట్రపతి అన్నారని, కానీ వాస్తవమేమిటంటే రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి కనీస మద్దతు ధరల పతనమవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. కేరళకు ఎయిమ్స్‌ను కేటాయించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన స్థలాన్ని గుర్తించి నోటిపై చేసినా కేరళపై రాజకీయ వివక్ష కొనసాగుతోందని ఆయన విమర్శించారు.

నిరుద్యోగ ప్రస్తావన లేకపోవడం విచారకరం : రహీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రపతి ప్రసంగంలో నిరుద్యోగ ప్రస్తావనే లేకపోవడం యువతను ఆందోళనకు గురిచేస్తోందని రాజ్యసభలో సిపిఎం ఎంపి ఎఎ రహీమ్ అన్నారు. విమర్శించారు. కేంద్ర సర్వీసులో 9.6 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రైల్వేలో 2.5 లక్షల ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. లోకో పైలట్లు 18,999 ఖాళీలు ఉన్నాయని సిఎంఐఇ ప్రకారం, దేశంలో నిరుద్యోగం గత ఏప్రిల్‌లో 8.01 శాతానికి పెరిగిందని తెలిపారు. అగ్నిపథ్‌తో సైన్యంలో కాంట్రాక్టీకరణ తీసుకొచ్చారని, అసమర్థ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. మైనారిటీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న జెడియు కూడా ఇదే అభిప్రాయంతో ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం గాంధీని పరిశుభ్రత అంబాసిడర్‌గా మారుస్తోందని, గాంధీజీ భారతీయ లౌకికవాదం, బహుళత్వానికి అంబాసిడర్ అని అన్నారు. గాంధీజీ పేరుతో మరుగుదొడ్లు నిర్మిస్తున్న బిజెపి ప్రభుత్వం సెక్యులర్ భారత్‌ను బుల్‌డోజర్ చేస్తోందని విమర్శించారు. గాంధీజీని ఉటంకించే హక్కు బిజెపి ప్రభుత్వానికి లేదన్నారు. గాంధీ మంత్రం 'ఈశ్వర్ అల్లా తేరే నామ్' అయితే బిజెపి మంత్రం 'కాశీ మధుర బాకీ హై' అని రహీమ్ అన్నారు.

బిజెపి నిరంకుశ రాజకీయాలకు గుణపాఠం

లోక్‌సభలో ఎస్ వెంకటేశన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నిరంకుశ రాజకీయాలకు ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని సిపిఎం లోక్‌సభ ఎంపి ఎస్ వెంకటేశన్ అన్నారు. రైతుల సమ్మె సందర్భంగా ఢిల్లీలోకి ట్రాక్టర్లు రాకుండా ప్రభుత్వం నిషేధం విధించిందని గుర్తుచేస్తూ..ప్రజలు మాత్రం రైతు నేత అయిన సిపిఎం ఎంపి అమ్రారామ్‌ను అదే ట్రాక్టర్‌పై పార్లమెంట్‌కు గౌరవంగా పంపాయని తెలిపారు. ట్రాక్టర్‌పైనే వచ్చి అమ్రారామ్ ప్రమాణం చేశారని గుర్తు చేశారు. అయోధ్యతో కూడిన ఫైజాబాద్‌లో దళిత నాయకుడు అవధేష్ కుమార్ జనరల్ స్థానంలో బిజెపిపై గెలిచారని తెలిపారు. కోచింగ్ మాఫియాలు పరీక్ష నిర్వహించే ఏజెన్సీలను నియంత్రిస్తున్నాయనడానికి ప్రశ్నపత్రం లీక్ ఒక ఉదాహరణ అని, దీనిని ప్రభుత్వం అడ్డుకోలేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. అయోధ్య వీధులన్నీ బురదతో నిండి ఉన్నాయని, కొత్త ఆలయానికి వెళ్లాలంటే దానిని దాటాల్సిందేనని ఫైజాబాద్ ఎంపి అవధేష్ కుమార్ అన్నారు.

గాజాలో 19 లక్షలకు చేరిన నిర్వాసితులు

గాజా : గాజావ్యాప్తంగా దాడులు కొనసాగుతున్నాయి. ప్రమాదకరమైన జోన్‌గా మారుతుందని హెచ్చరించి మరీ ప్రజలను ఇజ్రాయిల్ సైన్యం తరిమికొడుతుండడంతో ఇప్పటికి నిర్వాసితులైన వారి సంఖ్య 19 లక్షలకు చేరుకుందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. మరోవైపు పదే పదే దాడుల నేపథ్యంలో ఖాన్ యూనిస్ నగరం శిథిలాల దిబ్బగా మారింది. ఈ నగరానికి సమీపంలోని అల్ ఖరారా, బని సుహేలియా, ఇతర ప్రాంతాల నుండి ప్రజలందరూ ఖాళీ చేయాలని మిలటరీ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో దాదాపు రెండున్నర లక్షల మంది ప్రజలు ప్రభావితులయ్యారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.

లోపాలను ఎత్తి చూపిస్తే బెదిరింపులు

- అర్థంలేని సెబీ నోటీసులు
- వాస్తవాల గుర్తింపులో విఫలం
- కొటాక్ బ్యాంక్ పేరేందుకు చేర్చలేదు..!
- సెబీపై హిండెన్‌బర్గ్ విమర్శలు

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ సంస్థలపై చేసిన ఆరోపణలకు గాను అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్‌కు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై హిండెన్‌బర్గ్ తీవ్రంగా స్పందించింది. భారతీయ నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ సెబీ నోటీసులు జారీ చేసిందని హిండెన్‌బర్గ్ పేర్కొంది. భారత్‌లోని అత్యంత శక్తివంతమైన వ్యక్తులు చేసిన అవినీతి, మోసాలను బహిర్గతం చేయడానికి ప్రయత్నిస్తే తమను సెబీ బయపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించింది. తమకు ఉద్దేశపూర్వకంగానే నోటీసులు జారీ చేసిందని ఆరోపించింది. అవినీతి అక్రమాలను బయటపెట్టిన ఒకటిన్నర సంవత్సరం తర్వాత కూడా ఈ కేసులో వాస్తవాలను గుర్తించడంలో సెబీ విఫలమైందని హిండెన్‌బర్గ్ విమర్శించింది. తాము వివిధ సంస్థలతో కలిసి అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నామని వస్తున్న ఆరోపణల్లోనూ వాస్తవం లేదని తెలిపింది. భారత్‌లోని శక్తిమంతమైన వ్యాపారవేత్తల లోపాలను ఎత్తిచూపితే ఇలా నోటీ సులు పంపడం సరికాదని హిండెన్‌బర్గ్ పేర్కొంది.

అదానీ గ్రూప్ అవకతవకలను బయటపెట్టిన సమయంలోనే తాము ఆయా కంపెనీల స్టాక్స్‌పై షార్ట్ చేసినట్లు స్పష్టంగా వెల్లడించామని పేర్కొంది. అంటే అదానీ షేర్ల పతనాన్ని ముందే అంచనా వేసి వాటిని అమ్మకాలు చేశామని తెలిపింది. అదానీ షేర్ల షార్ట్ సెల్లింగ్‌లో నిబంధనలు పాటించామని స్పష్టం చేసింది. ఇన్వెస్టర్లతో ఉన్న సంబంధాలతో క్రయ, విక్రయాలు (షార్ట్) చేసి 4.1 మిలియన్ డాలర్ల (రూ.34 కోట్లు) ఆదాయం పొందామని.. అయితే.. సంస్థ ఖర్చులు, మిగతా వ్యయాలను లెక్కిస్తే తమకు ఏం మిగలలేదని తెలిపింది.

కోటాక్ భాగస్వామి ఎవరూ..!

'అదానీ గ్రూప్ అవకతవకల వ్యవహారం భయటకు వచ్చే సమయంలో కోటక్ బ్యాంకు విదేశాల్లో ఫండ్ కంపెనీని ఏర్పాటు చేసింది. దాని సహాయంతో ఓ పెట్టుబడి భాగస్వామి ద్వారా అదానీ స్టాక్స్‌ను షార్ట్ చేశారు. దీనివల్ల కోటక్ బ్యాంకుకు పెద్దగా లాభాలు ఏమి రాలేదు. కానీ.. సెబీ జారీ చేసిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా కోటక్ పేరు గానీ, ఆ సంస్థ బోర్డు సభ్యుల ప్రస్తావన లేదు. సెబీ మరో శక్తిమంత మైన భారత వ్యాపారవేత్తను రక్షించే యోచనలో ఉన్నట్లు స్పష్టమవుతోంది' అని హిండెన్‌బర్గ్ తెలిపింది. అదానీ గ్రూప్ సంస్థలు స్టాక్ ధరలను కత్రిమంగా పెంచాయని హిండెన్‌బర్గ్ 2023 జనవరిలో ఓ కీలక రిపోర్ట్‌ను విడుదల చేసి.. సంచలనం రేపింది. షేర్ల పెంపునకు కొన్ని విదేశీ పెట్టుబడిదారుల సహాయం తీసుకున్నారని అందులో ఆధారాలతో పేర్కొంది. విలువ పెరిగిన షేర్లను తనఖా పెట్టి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందిందని వెల్లడించింది. ఇది ఆర్థికపరమైన నేరాలకు పాల్పడినట్లు అవుతుందని అదానీ గ్రూపునపై విమర్శలు చేసింది.

రైబకినా, పెగులా శుభారంభం

వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ మహిళల సింగిల్స్‌లో 4వ సీడ్ రైబకినా(కజకిస్తాన్), 6వ సీడ్ వోంద్రుసోవా(చెక్) శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో రైబకినా 6-3, 6-1తో రూసె(జర్మనీ)ను, వోంద్రుసోవా 6-4, 6-2తో బౌజాస్(స్పెయిన్)ను వరుససెట్లలో చిత్తుచేశారు. మరో పోటీలో అన్‌సీడెడ్ వాంగ్(చైనా) 7-6(7-4), 3-6, 6-0తో టొమోసా(బల్గేరియా)పై చెమటోడ్చి నెగ్గింది.

గెలుపుకు చేరువలో డి-మినర్..

ఇతర పోటీల్లో 9వ సీడ్ డి-మినర్(ఆస్ట్రేలియా), 25వ సీడ్ మసెట్టి(ఇటలీ) తొలిరౌండ్‌లో విజయానికి చేరువలో ఉన్న దశలో మ్యాచ్ నిలిచాయి. రెండోరౌండ్‌కు దూసుకెళ్లారు. డి-మినర్ 7-6(7-1), 7-6(7-3), 6-6 ఆధిక్యతలో ఉన్న దశలో మ్యాచ్ నిలిచింది. ఇక మసెట్టి 4-6, 7-6(7-4), 6-2, 5-1 ఆధిక్యతలో ఉండగా ఆ మ్యాచ్ కూడా వెలుతురు లేమితో మరుసటిరోజుకు వాయిదా పడింది. ఇక 20వ సీడ్ కొర్డా(అమెరికా) 6-7(5-7), 7-6(7-4), 6-7(6-8), 6-6 వద్ద ఉండగా వీరి మ్యాచ్ కూడా నిలిచింది.

తొలిరౌండ్‌లోనే ఓడిన నాగల్

భారత సార్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్‌కు వింబుల్డన్ టోర్నీలో షాక్ తగిలింది. నేరుగా మెగాటోర్నీ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన భారత కెరటం మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో ఇంటిదారి పట్టాడు. సెర్బియాకు చెందిన మియోమిర్ కెక్మనోవిక్ చేతిలో 2-6, 6-3, 3-6, 4-6తో పరాజయం చెందాడు. నాగల్ పారిస్ ఒలింపిక్స్ బెర్తు దక్కించుకున్న సంగతి తెలిసిందే.

క్వార్టర్స్‌కు ఫ్రాన్స్, పోర్చుగల్

బెర్లిన్(జర్మనీ): యూరో కప్-2024 క్వార్టర్ ఫైనల్లోకి ఫిఫా ప్రపంచకప్ రన్నరప్ ఫ్రాన్స్‌తోపాటు పోర్చుగల్ జట్లు ప్రవేశించాయి. సోమవారం రాత్రి ఉత్కంఠభరితంగా సాగిన ప్రి క్వార్టర్స్ పోటీలో ఫ్రాన్స్ జట్టు 1-0తో బెల్జియంను చిత్తుచేసింది. మరో మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3-0తో స్లొవేనియాను చిత్తు చేసింది. నిర్ణీత, అదనపు సమయం ముగిసేసరికి ఇరుజట్లు గోల్స్ చేయడం విఫలమయ్యాయి.

వైజాగ్ వారియర్స్ రెండో విజయం

ప్రజాశక్తి -పిఎం పాలెం (విశాఖపట్నం)

ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఎపిఎల్) సీజన్-3లో వైజాగ్ వారియర్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. మంగళవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్ 8వికెట్ల తేడాతో రాయల సీమ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన వైజాగ్ వారియర్స్ బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన రాయల సీమ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 130 పరుగులు చేసింది. అనంతరం వైజాగ్ వారియర్స్ 14.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. అశ్విన్ హెబ్బర్ 46 బంతుల్లో 6 ఫోర్లు, సిక్సర్‌తో 56 పరుగులు చేశాడు. తర్వాత దిగిన కెప్టెన్ కె.శ్రీకర్ భరత్ 4 ఫోర్లు, 2 సిక్సులతో 33 బంతుల్లో 47 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ముప్వల యువన్ 6 బంతుల్లో 2 సిక్సర్లు ఒక ఫోర్‌తో 18 పరుగులు చేసి వైజాగ్ గెలుపులో కీలకపాత్ర పోషించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68